విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

శనివారం 21 డిసెంబర్ 2024 8 పేజీలు

భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సు

కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా

విశాలాంధ్ర - ఒంగోలు : భూ సమస్యలను పరిష్కరించేందుకే రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహి స్తోందని, ఈ రెవెన్యూ సదస్సులను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ప్రకాశం జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. శు క్రవారం కొత్తపట్నం మండలం, గాదెపాలెం గ్రామంలో జరిగిన రెవెన్యూ సదస్సునకు కలెక్టర్ తమీమ్ అన్సారియా హాజరై భూ సమస్యలపై వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించి సంబంధిత సమస్యల గురించి సవివరంగా అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎక్కువ శాతం అర్జీలు రెవెన్యూ సమస్యలపైనే వస్తున్నాయని, ఈ విషయాన్ని గుర్తించిన ప్రభుత్వం, సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులకు శ్రీకారం చుట్టిందని తెలిపారు. జిల్లాలోని అన్ని రెవెన్యూ గ్రామాల్లో సదస్సులను నిర్వహిస్తామని చెప్పారు. వీలైనంత వరకు అక్కడికక్కడే సమస్యలను పరిష్కరించేందుకు ప్రాధాన్యతను ఇస్తున్నామని చెప్పారు. అన్ని శాఖల అధికారులను రెవెన్యూ సదస్సుల వద్ద అందుబాటులో ఉంచామని తెలిపారు. ప్రజలు ఈ రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ రెవెన్యూ సదస్సులో కుల ధృవీకరణ సర్టిఫికేట్ కొరకు, ఫ్యామిలీ మెంబర్స్ సర్టిఫికేట్ కొరకు దరఖాస్తు చేసుకున్న వారికి పరిశీలన చేసి సంబంధిత సర్టిఫికెట్స్‌ను జిల్లా కలెక్టర్, సంబంధిత అర్జీదారులకు అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఒంగోలు రెవెన్యూ డివిజనల్ అధికారి లక్ష్మి ప్రసన్న, తహశీల్దార్ శ్రీ మధుసూదన్ రావు, రెవిన్యూ సిబ్బంది, సచివాలయం సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం కొత్తపట్నం మండలం, కె.పల్లెపాలెం గ్రామంలో చేపడుతున్న సిసి రోడ్ల పనులను జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా పరిశీలించారు. కె.పల్లెపాలెంలో 2.06 కోట్ల రూపాయలతో 4.53 కి.మీ మేర 46 పనులు చేపట్టడం జరిగిందని, అందులో 2.12 కి.మీ మేర 20 పనులు పూర్తి కావడం జరిగిందని పంచాయతీ రాజ్ ఈఈ శ్రీ కోటేశ్వర రావు జిల్లా కలెక్టర్ కు వివరించడం జరిగింది. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మిగిలిన పనులు సంక్రాంతి నాటికి నాణ్యతతో పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట ఒంగోలు రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీమతి లక్ష్మి ప్రసన్న, డ్వామా పిడి శ్రీ జోసఫ్ కుమార్, పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాలపై అప్రమత్తం

కారంచేడు పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన జిల్లా ఎస్పీ

విశాలాంధ్ర - కారంచేడు : మండల కేంద్రమైన కారంచేడు గ్రామంలోని పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ తుషార్ డూడి శుక్రవారం సందర్శించారు. పోలీస్ స్టేషన్ ఆవరణను పరిశీలించారు. అనంతరం ఫిర్యాదుల పరిష్కారం, కేసుల పురోగతిపై సిబ్బందిని ఆరా తీశారు. ముఖ్యంగా గ్రామాలలో జరిగే అసాంఘిక కార్యకలాపాల పట్ల చాలా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఫిర్యాదు దారుల పట్ల సిబ్బంది జవాబుదారీతనంగా వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వెంకట్రావు, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

- **'విశాలాంధ్ర' క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి**

2లో

ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు లింగశెట్టి బాలనవ్యశ్రీ

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న రూ.3580 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్‌ని విడుదల చేయాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షురాలు లింగశెట్టి బాలనవ్యశ్రీ డిమాండ్ చేశారు. సర్టిఫికెట్స్ లేక విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నా రన్నారు. జీవో నెంబర్ 77 రద్దు చేయాలన్నారు. పట్టణంలోని పాత బస్టాండ్ సెంటర్‌లో రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న రూ.3580 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ విడుదల చేయాలని ఉరి తాళ్లతో నిరసన తెలిపారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల నాసర్ జీ మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి, నెలలు గడుస్తున్నా, విద్యా దీవెన, వసతి దీవెనలను, ఏంటి ఎఫ్,ఆర్‌టిఎఫ్, మార్చినది

కానీ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పెండింగ్‌లో ఉన్న బకాయిలను చెల్లించడంలో అలసత్వం వహిస్తుందన్నారు. విద్యార్థులు విద్యాసంస్థల యాజమాన్యాల వద్ద మానసిక ఒత్తిడికి గురవు తున్నారన్నారు. ఇప్పటికే విద్యా సంవత్సరం పూర్తి చేసుకుని, ఫీజులు చెల్లించలేక కళాశాలల్లోనే సర్టిఫికెట్లు ఉంచి ఉన్నత విద్య చదవలేక, మరో పనికి వెళ్లలేక, తీవ్ర ఇబ్బందులకు - మిగతా 2 లో

అమిత్ షాని మంత్రి పదవి నుంచి భర్తరఫ్ చేయాలి

2లో

కేంద్ర హోం మంత్రి అమిత్ షాను మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలని దళిత హక్కుల పోరాట సమితి ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి పందిటి మోహన్ డిమాండ్ చేశారు. శుక్రవారం కనిగిరిలోని ఒంగోలు బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత బహుజన సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. అమిత్‌షా అంబేద్కర్‌పై పార్లమెంట్లో అనుచిత వ్యాఖ్యలు చేయడం దుర్మార్గం అన్నారు.

- విశాలాంధ్ర, కనిగిరి:

రైతులను లబ్ధిదారులుగా చేర్చాలి

- పీఎం పసల్ బీమా పథకం వర్తింప చేయాలి
- కలెక్టర్ జె.వెంకట మురళి సూచన

విశాలాంధ్ర - బాపట్ల : ప్రధానమంత్రి పసల్ బీమా పథకం కింద రైతులను లబ్ధిదారులుగా చేర్చాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. పీఎం పసల్ బీమా పథకంపై జిల్లా స్థాయి కమిటీ సమావేశం శుక్రవారం స్థానిక కలెక్టర్ చాంబర్లో జరిగింది. పంటలు సాగు చేస్తున్న ప్రతి రైతుకి లబ్ధి చేకూరేలా బీమా పథకాన్ని వర్తింపజేయాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. ప్రస్తుతం బ్యాంకుల ద్వారా పంట రుణాలు పొందిన రైతులు బాపట్ల జిల్లాలో 1.40 లక్షల మంది ఉన్నారన్నారు. సిసిఆర్‌సి కార్డులు పొందిన కౌలు రైతులు 23 వేల మంది ఉన్నారన్నారు. రైతులే ప్రీమియం చెల్లించేలా చైతన్య పరచాలన్నారు. తద్వారా కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించాలన్నారు. రైతుల కొరకు గ్రామాలలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. బీమా పథకాల నమోదు కొరకు జిల్లాలో 247 కామన్ సర్వీస్ సెంటర్లు పనిచేస్తున్నాయన్నారు. ప్రస్తుతం 412 హెక్టార్లకు 414 మంది రైతులు మాత్రమే బీమా పథకం ప్రీమియం చెల్లించారన్నారు. రైతులంతా పసల్ బీమా పథకం సద్వినియోగం చేసుకునేలా వ్యవసాయశాఖ అధికారులు ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. రైతులకు ఎలాంటి పంటనష్టం జరగకుండా ఉండాలంటే ఈ పథకం ఎంతో ఉపయుక్తమన్నారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం గుర్తించిన ఏడు పంటలకు బీమా అమలవుతుందన్నారు. ప్రకృతి విపత్తు సమయంలో పంటలు దెబ్బతిన్న వారందరికీ బీమా వర్తిస్తుందనే విషయాన్ని చాటి చెప్పాలన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను అధికారులు చేరుకోవాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయశాఖ అధికారి రామకృష్ణ, ఉద్యానవనశాఖ అధికారి జెన్నెమ్మ, జలవనరులశాఖ ఎస్ఈ వెంకటరత్నం, సిపిఓ శ్రీనివాస్, ఎల్‌డిఎం శివకృష్ణ, టాటా ఏఐజి ఏజెన్సీ సభ్యులు పాల్గొన్నారు.

'విశాలాంధ్ర' క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి

విశాలాంధ్ర - బల్లికురవ : నిబద్ధత కలిగిన జర్నలిజానికి నిదర్శనంగా ఆనాటి నుండి ఈనాటి వరకు విశాలాంధ్ర దినపత్రిక పలువురికి ఆదర్శప్రాయంగా నిలుస్తుందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. శుక్రవారం విశాలాంధ్ర క్యాలెండర్‌ను విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆవిష్కరించారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ సమసమాజ స్థాపన కోసం, తారతమ్యాలు ఎరుగని నవ సమాజ నిర్మాణం కోసం ఊపిరి పోసుకున్న అక్షర భాండాగారంగా విశాలాంధ్ర పత్రిక నేటికీ విరాజిల్లుతుంది అంటే ఆ పత్రిక పాటిస్తున్న పత్రికా విలువలు నిదర్శనమన్నారు. నిజాలు నిర్భయంగా రాస్తూ ప్రజల పక్షాన నిలిచి పోరాడుతున్న పత్రిక విశాలాంధ్ర దినపత్రిక అన్నారు. ప్రధాన పత్రికలకు ధీటుగా వార్తా సేకరణలో ముందుండటం అభినందనీయమన్నారు. ఆనాటి నుండి ఈనాటి వరకు పార్టీలకతీతంగా నిజాన్ని నిర్భయంగా వార్తలు రాస్తున్న ఘనత విశాలాంధ్రకే దక్కుతుందన్నారు. నేటి పత్రికారంగం కత్తి మీద సాములా మారిందని అన్ని పరిస్థితులను తట్టుకుని గ్రామీణ ప్రజల తలుపు తట్టే దినపత్రికలలో విశాలాంధ్ర కూడా పాలుపంచుకోవటం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ చంద్రశేఖర్ నాయుడు, ఎంపీడీవో సింగయ్య, తహశీల్దార్ శ్రీ చరణ్, మున్సిపల్ కమిషనర్ రవీంద్ర, వ్యవసాయ అధికారి వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పాస్టర్లకి దుస్తులు పంపిణీ

విశాలాంధ్ర- వెలిగండ్ల: సమాజంలో దేవుని ప్రేమ ద్వారా ప్రజలు మంచి మనసులు కలగాలని నిరంతరం పాస్టర్లు కృషి చేస్తుంటారని వెలిగండ్ల జడ్పీటిసి గుంటక తిరుపతిరెడ్డి అన్నారు. శుక్రవారం కనిగిరిలోని క్రిస్మస్ సందర్భంగా ఎంపీపీ దంతులూరీ ప్రకాశం పాస్టర్లకు దుస్తుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ పాస్టర్లు సమాజంలో ప్రజలను చైతన్య వంతం చేసి దేవుని ఆరాధన ద్వారా ప్రజల మనసులలో సత్ప్రవర్తన కలిగే విధంగా బోధిస్తూ ప్రజలను చైతన్యవంతం చేస్తారని అన్నారు. అటువంటి పాస్టర్లను ఆదరించి వారి అభ్యున్నతికి తోడ్పడవలసిన అవసరం మనందరిపై ఉందని అన్నారు.

వివాహ వేడుకల్లో గొట్టిపాటి లక్ష్మీ

విశాలాంధ్ర - దర్శి : దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ శుక్రవారం, దర్శి పట్టణం, కొత్తపాలెంలో జర్నలిస్ట్ షేక్ ఖాసీం వలి వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులు షేక్ ఖాసీం వలి - షేక్ కరీష్మలని ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో దారం సుబ్బారావు, విసి రెడ్డి, సందు రామయ్య పలువురు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులు పాల్గొన్నారు.

వైసీపీ హయాంలో అమాయకులపై కేసులు

డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ

విశాలాంధ్ర - దర్శి : ప్రకాశం జిల్లా ఎస్పీ దామోదర్‌ని శుక్రవారం దర్శి తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ మర్యాదపూర్వకంగా కలిశారు. ఎస్పీతో దర్శి నియోజకవర్గంలో శాంతి భద్రతలపై చర్చించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఈ ఆరు నెలల కాలంలో దర్శిలో ప్రశాంతతకు కృషిచేసిన పోలీస్ యంత్రాంగానికి డాక్టర్ లక్ష్మీ కృతజ్ఞతలు తెలిపారు. డాక్టర్ లక్ష్మీ ఎస్పీ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సమయంలో వైసీపీ నేతల ఒత్తిడితో అమాయకులపై కేసులు బనాయించారని వెంటనే ఆ కేసులను తొలగించాలని ఆమె కోరారు. అనేక ఎలక్షన్ బూత్ ల వద్ద జరిగిన చిన్న చిన్న వివాదాల నేపథ్యంలో అమాయక ప్రజలపై కేసులు ఉన్నాయని అన్నారు. ఈ కేసులను బనాయించేందుకు పోలీస్ శాఖ పై ఒత్తిడి చేశారని, రాజకీయాలకు అతీతంగా అమాయక ప్రజానీకానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎన్నికల కేసులు తొలగించాలని ఆమె కోరారు. కొందరు తెలుగుదేశం ముఖ్యనేతలపై కావాలనే కక్ష సాధింపుతో వైసీపీ నేతలు రౌడీ షీట్లు కూడా తెరిపించారని, వెంటనే వాటన్నిటినీ విచారించి పారదర్శకంగా రౌడీ షీట్‌లను తొలగించాలని, కేసులను కూడా ఎత్తివేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. దీనిపై ఎస్పీ దామోదర్ సానుకూలంగా స్పందించినట్లు డాక్టర్ లక్ష్మీ ఈ సందర్భంగా వివరించారు. బొట్లపాలెం, వీరాయపాలెం, దర్శి కురిచేడు రోడ్ ఆర్ డబ్ల్యు ఆఫీస్ వద్ద ఎన్నికల రోజు జరిగిన ఘర్షణల కేసుల తొలగింపు చేయాలని ఈ సందర్భంగా ఆమె వివరించారు. ఎన్నికల వరకు మాత్రమే రాజకీయాలని ఆ తరువాత ప్రజల రక్షణ బాధ్యతతో పాటు ప్రభుత్వాన్ని ప్రశాంతమైన వాతావరణంలో పల్లెలు అభివృద్ధి వైపు పయనించాలని ఆ లక్ష్యంతో తాను ముందుకు వెళుతున్నట్లు ఆమె వివరించారు. ఎన్నికల అక్రమ కేసులు పై ఇప్పటికే హోం మంత్రి దృష్టికి కూడా తీసుకువెళ్లినట్టు డాక్టర్ లక్ష్మీ తెలిపారు. త్వరలో కేసులన్నీలతో పాటు గ్రామాల్లో బైండోవర్ కేసులు కూడా తొలగిపోయి అమాయక ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఉంటాయని డాక్టర్ లక్ష్మీ ఆశాభావం వ్యక్తం చేశారు. మనది ప్రజా ప్రభుత్వం, ప్రజల కోసం, ప్రజల హక్కుల కోసం, ప్రజల అవసరాల కోసం ప్రజలు స్వేచ్ఛగా జీవించేందుకు మన ప్రభుత్వం పని చేస్తుందని అందుకు అనుగుణంగా అధికార యంత్రాంగం కూడా సహకరిస్తున్నారని డాక్టర్ లక్ష్మీ వివరించారు. ఇంచార్జ్ గొట్టిపాటి లక్ష్మీ వెంట దారం సుబ్బారావు, సందు రామయ్య పలువురు టిడిపి నాయకులు ఉన్నారు.

ప్రమాదంలో ప్రజాస్వామ్యం

విశాలాంధ్ర- కొండపి : బిజెపి పాలనలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి కె వీరారెడ్డి అన్నారు. మండలంలోని నేతి వారి పాలెం గ్రామంలో సిపిఐ శాఖ సమావేశం శుక్రవారం నిర్వహించారు. సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి కె. వీరారెడ్డి పాల్గొని మాట్లాడారు. ఆర్ఎస్ఎస్ నియంత్రణలో ఉన్న బిజెపి గత పది సంవత్సరాలుగా దేశంలో ఫాసిస్టు పాలన సాగిస్తూ పౌర హక్కులను కాలరాస్తుం దన్నారు. ప్రజాస్వామ్యాన్ని ప్రమాదంలో పెట్టి బిజెపి పాలం చేస్తుం దన్నారు. రాజ్యాంగ సంస్థలైన సిబిఐ, ఈడీలను తమ పార్టీ అనుబంధ సంఘాలుగా మార్చి అధికార దుర్వినియోగం చేస్తుందని దుయ్యబట్టారు. బలమైన ఐక్య ఉద్యమాలతో సమరశీల పోరాటాలు చేసి బడుగు బలహీన వర్గాలకు అండగా ఉందామన్నారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఐ కార్యదర్శి ఆర్ లక్ష్మితో పాటు పలువురు పాల్గొన్నారు.

రాజకీయ కక్షతో తొలగించారు..

విశాలాంధ్ర - నాగులుప్పలపాడు : మండలంలోని తిమ్మసముద్రం గ్రామంలో వీఓఏలుగా పనిచేస్తున్న నూరుబాష నాగూరమ్మ, రామిరి మాతధవిలు తమను విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ శుక్రవారం ఎంపిడిఓ వై.మహలక్ష్మికి వినతిపత్రం అందచేసారు. వారు మాట్లాడుతూ నాగూరమ్మ తిమ్మసముద్రం గ్రామైఖ్య సంఘం, మాధవి శ్రీషిరిడి సాయిబాబా గ్రామైఖ్య సంఘంలో గత కొన్ని సంవత్సరాలుగా వీఓఏలుగా పనిచేస్తున్నామన్నారు. రాజకీయ కారణాలతో మమ్ములను తొలగించారని దాంతో హైకోర్టును ఆశ్రయించి రిట్ పిటిషన్ వేసా మన్నారు. ఎపిఎం మమ్ములను విధుల్లోకి చేర్చుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేసారు. ఇప్పటికైన ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో సిపిఎం మండలకార్యదర్శి టి శ్రీకాంత్ విఓఏలు పాల్గొన్నారు.

అమిత్ షాని మంత్రి పదవి నుంచి భర్తరఫ్ చేయాలి

విశాలాంధ్ర-కనిగిరి: కేంద్ర హోం మంత్రి అమిత్ షాను మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలని దళిత హక్కుల పోరాట సమితి ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి పందిటి మోహన్ డిమాండ్ చేశారు. శుక్రవారం కనిగిరిలోని ఒంగోలు బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత బహుజన సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. అమిత్ షా కేంద్ర మంత్రి పదవిలో పనిచేస్తూ అంబేద్కర్ అంబేద్కర్ అంబేద్కర్ అంటూ పదేపదే అంటారు దానికి బదులుగా దేవుడా దేవుడా అని ఒకసారి అనండి మీకు పుణ్యం ప్రాప్తిచ్చి స్వర్గానికి వెళ్తారు. అన్ని పార్లమెంట్లో అనుచిత వ్యాఖ్యలు చేయడం దుర్మార్గము ఆలోచించండి ఒక కేంద్ర మంత్రిగా ఉండి రాజ్యాంగ పదవులు అనుభవిస్తూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ని అవహేళన చేయడం సిగ్గుమాలిన చర్యని దేశ ప్రజలకు ఎటువంటి సందేశం ఇస్తున్నారని రాజ్యాంగాన్ని రద్దు చేస్తామంటారు కొత్త రాజ్యాంగాన్ని ప్రారంభిస్తామంటారు. మనస్మృతిని ప్రవేశపెడతామంటారు. దేశంలో ఇటువంటి వ్యాఖ్యలు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకొని దేశద్రోహం కేసును నమోదు చేసి ఈ దేశ పౌరసత్వాన్ని రద్దు చేయాలని అన్నారు. ప్రపంచంలోనే అత్యంత గౌరవించదగ్గ వ్యక్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని వారిని అవహేళన చేస్తే బహుజనులు చూస్తూ ఊరుకోరని అన్నారు. మీ కుంచిత బుద్ధిని పక్కనపెట్టి దేశ ప్రజలకు ఉపయోగపడే పనులు చేయాలని అన్నారు దేశ ప్రధాని అయిన నరేంద్ర మోడీ మీ క్యాబినెట్లో ఇటువంటివారు మంత్రులుగా కొనసాగడం సిగ్గుచేటని వారిని సమర్థిస్తున్న మీలాంటివారు ఇంకా సిగ్గుపడవలసినటువంటి అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ధర్మ పోరాట సమితి రాష్ట్ర నాయకులు చదలవాడ బాలవరయ్య, మాల ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి శాంతరాజు, వాల్మీకి సంఘం నాయకులు నర్సింహులు, వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి అధ్యక్ష కార్యదర్శులు కోటికల బాలబాదుర్ల కోటపాటి రమణ రిటైర్డ్ ఉపాధ్యాయులు పందిటి కొండ చిన్నయ్య, పలుకూరి భాస్కర్, దారా కొండయ్య, వార్త విలేఖరి కుందుర్తి వెంకటేశ్వర్లు, దమ్ము శ్రీను, జొన్నలగడ్డ ధర్మేంద్ర పాల్గొన్నారు.

విడుదల చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

పడుతున్నారన్నారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం యాజమాన్యాల వద్ద రూ.7 లక్షల విద్యార్థులు సర్టిఫికెట్లు ఉంచారని యాజమాన్యాల దగ్గర సర్టిఫికెట్ ఉండడం ఎవరికి ప్రయోజనం, మరో పక్కన ప్రభుత్వం యాజమాన్యాల అందరికి పూర్తిగా చెల్లిస్తాం, విద్యార్థులకు అడ్మిషన్స్ సమయాల్లో, పరీక్షల సమయంలో ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు పెట్టకూడదు అనే స్పష్టమైన ఆదేశాలు లేకపోవడం వల్ల విద్యార్థుల వద్ద నుంచి పేరు మోసిన కళాశాలలో ముక్కు పిండి వసూలు చేస్తున్నా రన్నారు. ప్రభుత్వ అధికారులు ప్రభుత్వ యంత్రాంగం వీటన్నిటిని చూస్తూ ఉన్నారు. తప్ప కార్యాచరణ సిద్ధం చేయడం లేదన్నారు. ఉన్నత విద్యారంగానికి సంబంధించి జీవో నంబర్ 77 పై కూటమి ప్రభుత్వం నోరు మెదపడం లేదు,విద్యా సంవత్సరం అమలై, విశ్వవిద్యాలయాలు, వాటి అనుబంధ ప్రైవేట్ కళాశాలలో,పీజీ అడ్మిషన్స్, కేవలం రియంబర్స్మెంట్ అందకపోవడం వల్ల పది లక్షల మంది విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారన్నారు. ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న బకాయిలను విడుదల చేసి,జీవో నెంబర్ 77 రద్దు చేయాలన్నారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డి.దిలీప్, ఆర్ నాయుడు, జగన్మోహన్, మురళీశంకర్, తేజ, చరణ్, భార్గవ్, లక్ష్మణ్, హేమంత్, అజయ్, రామ్ పాల్గొన్నారు.

విద్యార్థులకు సేవ..దేవుడిచ్చిన వరం

విశాలాంధ్ర - దర్శి : విద్యార్థులకు సేవ చేసే భాగ్యం దక్కడం మాకు దేవుడు ఇచ్చిన వరం అని దర్శి శాసన సభ్యులు,ప్రకాశం జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి అన్నారు.శుక్రవారం దర్శి మండలం శివరాజ్ నగర్ వద్ద నున్న మోడల్ స్కూల్ లో 10 వ తరగతి విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ మెటీరియల్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భముగా శాసన సభ్యులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ మాట్లాడుతూ మా నాన్న విద్య పట్ల వున్న మక్కువ కారణంగా గత 24 సంవత్సరాల నుండి విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ మెటీరియల్ పంపిణీ చేయడం జరుగుతుంది అని అన్నారు ఆయన నేర్పిన ఆశయాలను కొనసాగిస్తూ నేడు ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నాం అన్నారు.దర్శి మండలం లో అన్ని స్కూల్ లలో 800 మందికి బుక్స్ పంపిణీ చేయడం జరుగుతుంది అన్నారు.మోడల్ స్కూల్ విద్యార్థులకు ఏ అవసరం ఉన్న మేము సహాయ సహకారాలు అందించడానికి సిద్ధం గా వున్నామని అన్నారు. ప్రకాశం జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ జిల్లా పరిషత్ నుండి మోడల్ స్కూల్ కి ఏటువంటి నిధులు కావాలి అన్నా మంజూరు చేస్తాను అని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ,వార్డ్ కౌన్సిలర్ మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ అదాలత్ సద్వినియోగం చేసుకోండి

విద్యుత్ ఈఈ శ్రీనివాసరావు

విశాలాంధ్ర - దర్శి: దర్శి విద్యుత్ సభ్యులు సబడివిజన్ పరిధిలోని విద్యుత్ వినియోదల సమస్యల పరిష్కారానికి ఈ నెల 21 తారీఖున చీమకుర్తిలో విద్యుత్ అదాలత్ నిర్వహిస్తున్నట్టు ఈ ఈ శ్రీనివాసరావు తెలిపారు. విద్యుత్ సమస్యలు ఉన్న వినియోగదారులకు విజయ వాడ ఆధ్వర్యంలో ఎపిసిపిడిసిఎల్ విద్యుత్ అవగాహన సదస్సు ఉదయం 10 గంటల నుండి ఒంటిగంట 30 నిమిషాల వరకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. విద్యుత్ అధికారులు ఈ అదాలతో పాల్గొంటారని చెప్పారు. చీమకుర్తి పొదిలి దొనకొండ కొనకనమెట్ల దర్శి ముండ్లమూరు కురిచేడు మండలాల పరిధిలోని వినియోగదారుల ఫిర్యాదులను రాతపూర్వకంగా సర్వీస్ కనెక్షన్ నెంబర్ పూర్తి పూర్తి అడ్రస్ తోతమ సమస్యను పరిష్కరించుకోవాలని ఈ ఈ పి శ్రీనివాసరావు తెలిపారు.

సమన్వయంతో పనిచేస్తాం

విశాలాంధ్ర -తాళ్లూరు : మేమంతా ఒక్కటే అని కొత్త పాతల విభేదాలు ఎవి లేవని తాళ్లూరు ఎంపీపీ తాటికొండ శ్రీనివాస రావు, టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు బొమ్మి రెడ్డి ఓబులు రెడ్డి, పార్టీ జిల్లా సమన్వయ కమిటీ కార్యదర్శి మానం రమేష్ బాబు, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి షేక్ పెద కాలేషా వలి (బడే) అన్నారు. ఎంపీపీ కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఎంపీపీ తాటికొండ శ్రీనివాస రావు మాట్లాడుతూ పార్టీ దర్శి నియోజక వర్గ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, లలిత్ సాగర్‌ల ఆదేశాల మేరకు నడుచుకుంటూ పార్టీ అభ్యున్నతికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. టిడిపిలో అన్ని క్యాడర్‌లలో ఉన్న ప్రజా ప్రతినిథులను నాయకులను కలుపుకుంటూ వెళ్తున్నామని ఎక్కడ కూడ ఎటువంటి విభేదాలు లేవని అన్నారు. జిల్లా సమన్వయ కార్యదర్శి మానం రమేష్ బాబు మాట్లాడుతూ పార్టీలో, క్షేత్ర స్థాయిలో అవగాహన ఉన్న తర్వాత వార్తలు వ్రాయాలని ఎవరి కోసం వార్తలు వ్రాయ కూడదని అన్నారు. మండలంపై పూర్తి అవగాహన లేక వార్తలు వ్రాస్తే ఇలాగే ఉంటుందని అన్నారు. ఇష్టాను రీతిగా ఒక పార్టీకి అనుకూలంగా వార్తలు వ్రాయటం జర్నలిజం కాదని హితవు చెప్పారు. మండల పార్టీ అధ్యక్షుడు బొమ్మి రెడ్డి ఓబులు రెడ్డి మాట్లాడుతూ నిజా నిజాలు తెలుసుకుని విచారించి మాత్రమే వివరణతో వార్తలు వ్రాయాలని కోరారు.

శేషు నియామకాన్ని ఒప్పుకోము..

విశాలాంధ్ర- హనుమంతునిపాడు: ప్రకాశంజిల్లా కార్యాలయంలో ఏపీవోగా పని చేస్తూ అనేక అవినీతి అక్రమాలకు పాల్పడి బిటిఏ జిల్లా శాఖ పోరాటం వల్ల ఏపీఓ పోస్ట్ నుంచి తొలగించ బడిన ఒక ఎస్జిటీ మరల ఏపీఓకు దరఖాస్తు చేయడం నిబంధనలకు విరుద్ధమని అతని దరఖాస్తు స్వీకరించి నట్లయితే బిటిఏ జిల్లా శాఖ తరపున ధర్నాకు దిగుతామని డీఈఓ ఏ కిరణ్ కుమార్‌కి తెలియజేస్తున్నట్లు పలువురు తెలిపారు. గతంలో రూల్ ఆఫ్ రిజర్వే షన్ వైలేషన్ చేసి బహుజన ఉపాధ్యా యులకు తీవ్ర నష్టం చేకూర్చా రని ఉపాధ్యాయ బదిలీల కౌన్సిలింగ్‌లో అనేక అవినీతి అక్రమాలకు పాల్పడ్డాడని డిఈఓకి వివరించడం జరిగింది. డీఈవోతో చర్చల్లో పాల్గొన్న వారిలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పఠి వెంకట్రావు, జిల్లా అధ్యక్షులు దద్దాల శ్రీని వాసులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు పారాబత్తిన జాలరామయ్య,జిల్లా కార్య నిర్వాహక అధ్యక్షులు కర్ర దేవా సహాయం ఉన్నారు.

దళిత ఉద్యోగిపై వివక్ష వద్దు

మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు బిల్లా చెన్నయ్య

విశాలాంధ్ర -ఒంగోలు : దళిత ఉద్యోగిపై జిల్లా ఉన్నతాధికారులకు కుల వివక్షత తగదని, కోర్టు ఉత్తర్వులను అమలు చేసి ఉద్యోగంలో చేర్చుకోవాలని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు బిల్లా చెన్నయ్య డిమాండ్ చేశారు. కోర్టు ఉ త్తర్వులను అమలు చేయడంతో జిల్లా కలెక్టర్ తాత్సారం చేయడం ఆశ్చర్యాన్ని కల్గిస్తుందన్నారు. శుక్రవారం నగరంలోని అంబేద్కర్ భవన్లో బాధితునితో కలిసి విలేకర్ల సమావేశం ఏర్పాటు వివరాలు తెలియజేశారు. కరవాది అనీల్ అనే దళిత యువకుడు ఈ ఏడాది మార్చి 16వ తేదీన జిల్లా వైద్య ఆరోగ్య శాఖాలో సైకాలజిస్ట్ పోస్టుకు డిఎస్సి ద్వారా ఉద్యోగంలో చేరారు. అప్పటి నుండి విధులు నిర్వర్తిస్తున్నారు. 13వ తేదీ నుండి సెలవు పెట్టుకున్నారు. సెలవులో ఉన్న సమ యంలో అకారణంగా మరుసటి రోజు 14వ తేదీన ఉద్యోగం నుండి టెర్మినేట్ చేసినట్లు తెలియజేశారు. అకారణంగా తీసివేతపై కోర్టును సంప్రదించారు. విధుల్లోకి తీసుకోవాలని హైకోర్టు ఆర్డర్ ఇచ్చింది. కాని జిల్లా కలెక్టర్, వైద్యాధికారులు ఆర్డర్ను అమలు చేయకుండా తాత్సారం చేయడం విడ్డూరంగా ఉందన్నారు. న్యాయబద్ధంగా రావాల్సిన ఉద్యోగాన్ని దళిత యువకుడు కరవాది అనీల్కు కేటాయించాలని కోరారు. ఈ విషయాన్ని ప్రిన్సిపల్ సెక్రెటరీ దృష్టికి, రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ దృష్టికి జాతీయ ఎస్సీ ఎస్టీ కమిషన్ దృష్టికి అంతేకాకుండా మానవ హక్కుల సంఘం దృష్టికి తీసుకువెళ్లి న్యాయం జరిగే వరకూ న్యాయపోరాటం చేస్తామని బిల్లా చెన్నయ్య హెచ్చరించారు.

డీఎస్పీని కలిసిన ఎస్సై

విశాలాంధ్ర - పీసీపల్లి : సాధారణ బదిలీలో భాగంగా ప్రకాశం జిల్లా కనిగిరికి బదిలీపై వచ్చిన నూతన డిఎస్పీ యం మహేశ్వరరావును శుక్రవారం పిసి పల్లి ఎస్ఐ జి కోటయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. కనిగిరి డిఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన డిఎస్పీకి ఎస్సై బొకేను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. మండల పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణ నేర నియంత్రణ చట్ట వ్యతిరేక అసాంఘిక కార్యకలాపాల కట్టడి సైబర్ నేరాలపై అవగాహన ఇతర అంశాలపై నిర్వహించాల్సిన అంశాల పట్ల పలు సూచనలు

పేదలకు దుస్తులు పంపిణీ

విశాలాంధ్ర - బేస్తవారిపేట : క్రిస్మస్ పర్వదినం సందర్భంగా స్థానిక అంబేద్కర్ కాలనీలోని క్రీస్తు సంఘంలో శుక్రవారం వేశపోగు భరణి, కవలకుంట్ల ఇస్సాక్ ఆధ్వర్యంలో వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, పేద సువార్తికులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భరణి మాట్లాడుతూ బీదలను కనికరించువాడు యెహోవాకు అప్పిచ్చువాడని, ఆయన వారికి ప్రత్యుపకారం చేస్తాడని తెలిపారు. ప్రతి సంవత్సరం ఇటువంటి కార్యక్రమాలు చేయడం దేవుని కృపని, రాబోయే రోజుల్లో ఇలాంటి కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపడతామని పేర్కొన్నారు. కవలకుంట్ల ఇస్సాక్ మాట్లాడుతూ క్రీస్తు బోధనలలో అతి ముఖ్యమైనది ఇతరులకు సహాయపడటమని తెలిపారు, ఈ కార్యక్రమంలో బ్రదర్ గుర్రం అనిల్, కే. మల్లయ్య, చిన్న కాశన్న, డేవిడ్, మోషే, రాజయ్య, తిమోతి, నాని తదితరులు పాల్గొన్నారు.

రిసార్ట్ నిర్మాణానికి భూమి పూజ

విశాలాంధ్ర - ఒంగోలు : మద్దిపాడు మండలం పరిధిలోని గుండ్లకమ్మ జలాశయం వద్ద పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ ఆధ్వర్యంలో రిసార్ట్ నిర్మాణానికి భూమి పూజ శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు బి.ఎన్. విజయ్ కుమార్ పాల్గొని వేదమంత్రాల మధ్య భూమి పూజ చేయడం విశేషం. ఈ సందర్భంగా శాసనసభ్యులు విజయ్ కుమార్ మాట్లాడుతూ, "ప్రకాశం జిల్లా పర్యాటక అభివృద్ధిలో ఈ రిసార్ట్ ప్రత్యేకమైన గుర్తింపు సాధిస్తుంది. పర్యాటకరంగానికి ఈ ప్రాజెక్టు గర్వ కారణంగా మారుతుంది" అని అన్నారు. పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ నూకసాని బాలాజీ మాట్లాడుతూ, "రూ. 3.5 కోట్లతో స్విమ్మింగ్ పూల్, ఫ్యామిలీ రెస్టారెంట్, హెలిపాడ్ వంటి సదుపాయాలతో రిసార్ట్ నిర్మాణం జరుగుతోంది. పర్యాటక రంగంలో గుండ్లకమ్మ జలాశయం కీలక భూమిక పోషిస్తుంది. వైసీపీ హయాంలో ఈ ప్రాజెక్టు శిథిలావస్థకు చేరగా, ప్రస్తుతం మేము దీన్ని పునరుద్ధరించి రాష్ట్రంలో ప్రముఖ పర్యాటక కేంద్రంగా నిలిపేందుకు కృషి చేస్తాం" అన్నారు.

కాటేజ్ పరిసరాలను శాసనసభ్యులు పరిశీలించగా, రిసార్ట్ అభివృద్ధి ప్రణాళికలపై పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి అడక స్వాములు, మండల పార్టీ అధ్యక్షుడు జయంతి బాబు, సీనియర్ నాయకులు ఉప్పుగుండూరు నాగేశ్వ రరావు, మాజీ జెడ్పీటీసీ మనపర్తి రామకృష్ణ, గడ్డం రవి పాల్గొన్నారు.

డీఆర్‌డీఏలో సెమీక్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర-రొంపిచర్ల : స్థానిక డీఆర్‌డీఏ కార్యాలయంలో శుక్రవారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ ఏసుక్రీస్తు మహోన్నత దేవుడని అన్నారు. క్రీస్తు మార్గం ఆచరణీయమని అన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, గేయాలు ఆకట్టుకున్నాయి. ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం సెమీక్రిస్మస్ కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బి.నిర్మల, ఎండీఓ కె.మృత్యుంజయబాబు, డీఆర్‌డీఏ జిల్లా ఉన్నతి కో-ఆర్డినేటర్ జీవన్, ఏపీఎం సోమశేఖర్, నరసరావుపేట ఏపీఓ భరత్, మాజీ ఎంపీపీ మొండితోక రామారావు, టీడీపీ మండల అధ్యక్షుడు పులుకూరి జగ్గయ్య, మండల నాయకులు మాదినేని శ్రీనివాసరావు, కొత్తపల్లి జయ, డ్వాక్రా మహిళలు, సిబ్బంది పాల్గొన్నారు.

మహిళల స్వయం సమృద్ధే లక్ష్యం

విశాలాంధ్ర-చిలకలూరిపేట : మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికాభివృద్ధి సాధించాలని ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ చిలకలూరిపేట అధ్యక్షురాలు గట్టు సరోజిని అన్నారు. ఇన్నర్‌వీల్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని రోటరీ కమ్యూనిటీ హాలులో ఆరుగురు పేద మహిళలకు జీవనోపాధి నిమిత్తం కుట్టు మిషన్లు ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా సరోజిని మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా వృద్ధి చెందినప్పుడే ఆ కుటుంబం.. తద్వారా సమాజం అన్ని విధాలా ప్రగతి సాధిస్తుందని వెల్లడించారు. ఈ కార్యక్ర మానికి క్లబ్ పూర్వ అధ్యక్షురాలు పల్లపోతుల విజయ లక్ష్మి, పోతినేని పద్మావతి, సభ్యులు కందిమల్ల భారతి, మండవ పద్మావతి, డాక్టర్ వరలక్ష్మిలు 2 కుట్టు మిషన్లు, మిగిలిన సభ్యుల ఆర్థిక సహకారం అందించినట్లు వెల్ల డించారు. కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ నార్నే జయలక్ష్మి, కుట్టు మిషన్ల దాతలు, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

రేపు పట్టభద్రుల ఆత్మీయ సమావేశం

విశాలాంధ్ర - వినుకొండ : గుంటూరు నగరంలోని ఏటుకూరి రోడ్డు వివాహ కన్వర్షన్ సెంటర్ నందు ఈనెల 22వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు ఉమ్మడి గుంటూరు- కృష్ణా జిల్లాల పట్టభద్రులకు ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని, తప్పనిసరిగా పట్టభద్రులందరూ సమావేశానికి హాజరుకావాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకుడు పంచుమర్తి భూపతిరావు కోరారు. సమావేశానికి కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర రావు, ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ.ఆంజనేయులు,ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్యేలు హాజరవుతున్నట్లు భూపతి రావు తెలిపారు.

అలుగుమల్లెపాడులో రెవెన్యూ సభ

విశాలాంధ్ర-దాచేపల్లి : నగర పంచాయతీ పరిధిలోని అలుగుమల్లెపాడులో శుక్రవారం అధికారులు రెవెన్యూ గ్రామ సభ నిర్వహించారు. మూడో సచివాలయం పరిధిలోని ఈ గ్రామానికి చెందిన 15 మందికి పైగా రైతులు తమ సమస్యలను వివరిస్తూ అర్జీలు ఇచ్చారు. వాటిని పరిశీలించి సత్వరమే పరిష్కరించనున్నట్లు తహశీల్దార్ కుటుంబరావు చెప్పారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

జిల్లాను సమగ్రాభివృద్ధి చేయాలి

కలెక్టర్ తమీమ్ అన్సారియా

విశాలాంధ్ర - ఒంగోలు : శుక్రవారం కలెక్టరేట్లోని గ్రీవెన్స్ హాల్ నందు వ్యవసాయ అనుబంధ రంగాల 15 శాతం జి ఎస్ డి పి వృద్ధిరేటే లక్ష్యం అనే అంశంపై శాఖల వారీగా జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వ్యవసాయ అనుబంధ రంగాల్లో 15 శాతం జి ఎస్ డి పి వృద్ధిరేటే లక్ష్యం సాధించేలా కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకొని అందుకను గుణంగా లక్ష్య సాధనకు సంబంధిత శాఖల అధికారులు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. రాబోయే మూడు నెలల స్థిర లక్ష్యాలను సాధించడానికి మీ మీ శాఖల ఆధ్వర్యంలో మండలాల వారిగా, డివిజనల్ వారిగా నివేదికలు సిద్ధం చేయాలని అధికారులు ఆదేశించారు. ప్రతి గ్రామంలో పొలం పిలుస్తుందని కార్యక్రమం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించాలని, రైతులను విరివిగా పాల్గొనే విధంగా కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ప్రకృతి వ్యవసాయానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తున్నదని తెలిపారు. ప్రకృతి వ్యవసాయంపై రైతులకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టి రాబోయే ఐదేళ్లలో ప్రకృతి వ్యవసాయాన్ని వృద్ధి చేసేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు.

అవార్డు గ్రహీత పెనుగొండకు అభినందనలు



విశాలాంధ్ర-దాచేపల్లి : ప్రముఖ రచయిత పెనుగొండ లక్ష్మీనారాయణకు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు వచ్చినందుకు సీపీఐ దాచేపల్లి సీనియర్ నాయకుడు, పింఛనుదారుల సంఘం మండల శాఖ కార్యదర్శి బుర్రి కృష్ణారెడ్డి, అభ్యుదయ రచయితల సంఘం ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి, దాచేపల్లి పాఠశాల ఉపాధ్యాయులు కోసూరి రవికుమార్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఆయన రచించిన దీపిక అభ్యుదయ వ్యాస సంపుటికి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. గుంటూరులో న్యాయవాద వృత్తిలో ఉన్న ఆయన 1972 నుంచి అభ్యుదయ రచయితల సంఘం కార్యకర్తగా పనిచేస్తూ జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో అనేక బాధ్యతలు నిర్వహించినట్లు చెప్పారు. గతేడాది జాతీయ అధ్యక్షుడుగా ఎన్నికైన ఆయన తొలి తెలుగు సాహితీవేత్తగా గుర్తింపు పొందినట్లు తెలిపారు. 1972లో సమిధ అనే కవితతో తన సాహితీ ప్రస్థానాన్ని ప్రారంభించినట్లు పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా 21 భాషలకు గాను కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారాలను కేంద్ర ప్రభుత్వం తాజాగా ప్రకటించిన విషయం విదితమే. వచ్చే ఏడాది మార్చి 8న ఢిల్లీలో ఆయన ఈ పురస్కారాన్ని అందుకోనున్నారు. పెనుగొండ లక్ష్మీనారాయణ రచించిన దీపిక అభ్యుదయ సాహిత్య వ్యాస సంపుటి అవార్డుకు ఎంపికైనందుకు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

విశాలాంధ్ర-దాచేపల్లి : నడికూడి వ్యవసాయ మార్కెట్ యార్డు ప్రాంగణంలో అన్నదాతలు ఆరబోసుకున్న ధాన్యం అకాల వర్షానికి తడిసినందున వాటిని ప్రభుత్వమే నేరుగా కొనుగోలు చేయాలని పల్నాడు రైతు సంఘం కన్వీనరు కోలా నవజ్యోతి డిమాండ్ చేశారు. ఆయన శుక్రవారం విలేకర్లతో మాట్లాడుతూ ధాన్యానికి కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన గిట్టుబాటు ధర 100 కిలోల బస్తా రూ. 2300లు ఉండగా, ప్రైవేట్ వ్యాపారులు కేవలం రూ.1800లకే కొనుగోలు చేస్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. కావున గిట్టుబాటు ధరకు ప్రభుత్వమే నేరుగా కొనుగోలు చేయాలని కోరారు. ఇదిలా ఉండగా దాచేపల్లి వ్యవసాయాధికారి పాపకుమారి శుక్రవారం స్థానిక మార్కెట్ యార్డును సందర్శించి తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. విలేకర్లతో మాట్లాడుతూ రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యాన్ని కొనుగోలు చేసేందు కు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. నిబంధనల ప్రకారం ఈ క్రాప్ నమోదు చేయించుకున్న రైతుల నుంచి ఖచ్చితంగా కొనుగోలు చేస్తామని అన్నారు.

పల్లెల్లో ప్రగతి బాటలు

విశాలాంధ్ర-రెంటచింతల: కూటమి ప్రభుత్వం పల్లెల ప్రగతిపై ప్రత్యేక దృష్టి సారించి అధికారంలోకి వచ్చిన ఏడు నెలల కాలంలోనే పంచాయతీల అభివృద్ధి కోసం పలుమార్లు నిధులు విడుదల చేసి గ్రామాభివృద్ధికి బాటలు వేసింది. అందులో భాగంగానే ఉపాధి హామీ నిధులతో సీసీ రహదారులు, ఇతర మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక చర్యలు చేపట్టింది. మండల కేంద్రమైన రెంటచింతలలోని రెండు పవిత్ర దేవాలయాల నడుమ ఉన్న రహదారి ఎన్నో ఏళ్లుగా దుర్గంధమయమై జనం నడవలేని పరిస్థితి. ఇప్పుడు ప్రభుత్వం ఉపాధి హామీ కింద రూ.10 లక్షలు నిధులు కేటాయించ డంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు చురుగ్గా జరుగుతున్నాయి. ఉపాధి హామీ నిధులతో నిర్మాణం చేపట్టిన సీసీ రోడ్లు రానున్న సంక్రాంతి నాటికి పూర్తిగానున్నాయి.

నేడు డీజీపీ వర్సిటీ పర్యటన

విశాలాంధ్ర-మంగళగిరి : ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయానికి రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) సిహెచ్ ద్వారకా తిరుమలరావు శనివారం రానున్నారు. వర్సిటీ డైక్‌మెన్ ఆడిటోరియంలో ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల విద్యార్థులకు ఇండక్షన్ అండ్ ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహిస్తు న్నారు. ఈ కార్యక్రమంలో ద్వారకా తిరుమలరావు ముఖ్య అతిథిగా పాల్గొం టున్నారు. ఉదయం 10.30 గంటలకు ఆయన పర్యటన ప్రారంభ మౌతుంది. ఈ కార్యక్రమంకు ఇన్‌చార్జ్ వైస్ ఛాన్సలర్ ఆచార్య కె.గంగాధరరావు అధ్యక్షత వహిస్తారు. గౌరవ అతిథులుగా ఇన్‌చార్జ్ రెక్టర్ ఆచార్య కె.రత్న షీలా మణి పాల్గొన్నారు.

షరీఫ్, వలి సంస్మరణ సభ

విశాలాంధ్ర - వినుకొండ : పట్టణంలో మానవ సేవ సమితి ఆధ్వర్యంలో శుక్రవారం ఈ స్వచ్ఛంద సేవా సంస్థ ట్రెజరర్ జంపకానాల షేక్ షరీఫ్ మరో సభ్యులు స్టార్ వలీ సంస్మరణ సభ రైల్వే స్టేషన్ వద్ద జరిగింది. ఈ సభకి చామర్తి భవాని శంకర్ అధ్యక్షత వహించారు. వారికి ఘన నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డాక్టర్ పి.వి.సురేష్ బాబు మాట్లాడుతూ షరీఫ్, వలీ మా మానవ సేవ సమితికి చేసిన సేవలు మర్చిపోలేమని వారి మరణం మమ్మల్ని ఎంతో దుఃఖానికి దారితీసింది అన్నారు. ప్రముఖ న్యాయవాదులు పీ.జే. లుకా, సి. హెచ్.ఎల్.ఎన్. మూర్తి మాట్లాడుతూ మానవ సేవ సమితి వారు వినుకొండ పట్టణంలో మొక్కలు నాటే కార్యక్రమం తీసుకున్నందుకు సంస్థ సభ్యులందరికీ అభినందనలు తెలిపారు. కూచి రామాంజనేయులు జస్టిస్ పాల్గొని షరీఫ్, వలి వ్యక్తిత్వాన్ని, మంచి మనిషిలు అని మానవ సేవ సమితితో వారికున్న అనుభూతులను గుర్తు చేశారు. 15 ఏళ్ల నుంచి మానవ సేవ సమితి సేవా కార్యక్రమాలు వినుకొండ ప్రజలు మర్చిపోరని, పెద్దలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మానవ సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

నల్లగుంటలో 21 అర్జీల స్వీకరణ

విశాలాంధ్ర - కొమరోలు: మండలంలోని నల్లగుంట్ల జిమరాయిపల్లి గ్రామాలలో శుక్రవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ప్రజల నుండి 21 అర్జీలు స్వీకరించినట్లు స్థానిక తాసిల్దార్ భాగ్యలక్ష్మి తెలిపారు తమ భూములకు హద్దులు చూపాలని మరి కొందరు పట్టాదార్ పాస్ పుస్తకాలు మంజూరు చేయాలని అర్జీలు సమర్పించారు ఈ కార్యక్రమంలో వీఆర్వో రంగనాథ్ నల్లగుంట్ల తెలుగుదేశం పార్టీ నాయకులు మేడం జ్యోతిరాడ్డి ఎంపీటీసీ చెన్నారెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి సర్పంచ్ జి ప్రదీప్ మరి తెలుగుదేశం పార్టీ నాయకులు పి రాజగోపాల్ పి రాధాకృష్ణ బొద్దు పెద్ద రంగయ్య వేల్పుల మహేంద్ర జి ప్రసాద్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

బాబురావు జన్మదినవేడుకలు

విశాలాంధ్ర - కొనకనమిట్ల : కొనకనమిట్ల మండల టిడిపి అధ్యక్షుడు మారబోయిన బాబురావు జన్మదిన వేడుకలు పొదిలిలోని వారి స్వగృహం నందు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐటిడిపి నాయకులు పెరికె రత్నం, సిహెచ్ రాంబాబు ,ఎల్ సుబ్బయ్య, పి గోపి వై శ్రీను లు బాబురావుకు కాలువ కప్పి ఘనంగా సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు ఇటువంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు.

రెవెన్యూ సదస్సు 23 అర్జీలు

విశాలాంధ్ర - కొనకనమిట్ల : చిన్నారి కట్ల గ్రామంలో శుక్రవారం జరిగిన రెవెన్యూ సదస్సుకు 23 అర్జీలు అందజేసినట్లు తాసిల్దార్ ఆవుల సురేష్ ప్రకటనలో తెలిపారు. నాలుగు అర్జీలను అక్కడికక్కడే పరిష్కరించామని, మిగిలిన అర్జీలను విచారణ చేపట్టి త్వరలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. చినారి కట్ల సాగునీటి సంఘం అధ్యక్షుడు మాజీ సర్పంచ్ దేవి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నాయకులు భారీగా బాలయ్య, ఆర్‌ఐ వీఆర్వోలు రాజశేఖర్ రెడ్డి, జానయ్య రమేష్, దిలీప్ కుమార్ సర్వేయర్ రవిచంద్ర రెడ్డి భాష పాల్గొన్నారు.

మద్యం బాటిళ్లు పట్టివేత

విశాలాంధ్ర- వెలిగండ్ల: శుక్రవారం అక్రమంగా 53 మద్యం బాటిల్ ను తరలిస్తున్న వ్యక్తిని ఎస్ఐ మధుసూదన్ రావు అదుపులోనికి తీసుకొని మద్యం బాటిలను స్వాధీనపరుచుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించిన, గ్రామాలలో బెల్ట్ షాపులు ద్వారా మద్యాన్ని విక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు గ్రామాల్లోని వ్యక్తులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

అమిత్ షా రాజీనామా చేయాలి

విశాలాంధ్ర-దాచేపల్లి : పార్లమెంటు సాక్షిగా డాక్టర్ బీఆర్ అంబేద్క ర్‌పై కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను దాచేపల్లి నగర పంచాయతీ సహా గ్రామీణ మండలానికి చెందిన దళిత, బడుగు, బలహీన వర్గాల నాయకులు తీవ్రంగా ఖండించారు. వారు శుక్రవారం నారాయణపు రంలో విలేకర్లతో మాట్లాడారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారానే మీకు హోంమంత్రి పదవి వచ్చిం దని తెలుసుకోవాలన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను కించపర్చిన మీరు దేశ ప్రజలకు క్షమాపణ చెప్పి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. వారిలో పోలే సుధీర్, పరిమి బాబు, కొండవీటి కొండలరావు, చింతల దానియేలు, మేడి సుగుణరావు, షేక్ జాకీర్ హుస్సేన్, షేక్ సైదులు, కొమ్ము కరుణాకర్, ముంద్రా శ్రీనివాసరావు, బొల్లంపల్లి మరియానందం తదితరులు పాల్గొన్నారు.

కాలువలో గల్లంతై శవమై తేలాడు..

విశాలాంధ్ర-రెంటచింతల: ఈతకి వెళ్లి కాలువలో పడి గల్లంతైన విద్యార్థి శుక్రవారం శవమై తేలాడు. మండలంలోని జెట్టిపాలెం గ్రామానికి చెందిన తాటిమళ్ళ కోటేశ్వరరావు(14) రెంటచింతల లోని బాల

భూసమస్యలు సత్వరమే పరిష్కారం

- సీఎస్ఆర్ నిధులతో కమ్యూనిటీ హాళ్లు
- లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ
- అద్దంకి రెవెన్యూ సదస్సులో మంత్రి గొట్టిపాటి రవికుమార్

విశాలాంధ్ర - అద్దంకి : గత ప్రభుత్వ అధికార దుర్వినియోగం, అస్తవ్యస్థ పాలనతో ఏర్పడ్డ భూ సంబంధిత సమస్యలను సత్వరమే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. బాపట్ల జిల్లా అద్దంకిలో శుక్రవారం జరిగిన రెవెన్యూ సదస్సులో పాల్గొన్న ఆయన రైతుల నుంచి వినతులను స్వీకరించారు.అత్యధిక శాతం భూ సంబంధిత సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తులు రావడంతో వాటిని శాశ్వత ప్రాతిపదికన వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.బాధితులతో మాట్లాడిన మంత్రి గొట్టిపాటి ఎవరూ ఇబ్బందులు పడాల్సిన అవసరం లేదన్నారు.రెవెన్యూ సదస్సుల ద్వారా గత ప్రభుత్వ తప్పిదాలను సరిదిద్ది భూ సంబంధిత సమస్యలను పరిష్కరించి అర్హులకు న్యాయం చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.సంబంధిత రెవెన్యూ ఉన్నతాధికారులు,వీఆర్వోలతో మంత్రి గొట్టిపాటి రవికుమార్ సమావేశం నిర్వహించారు.ప్రతి అర్జీని నమోదు చేసి,వెంటనే పరిష్కరించే చర్యలు తీసుకోవాలనీ,సమస్య పరిష్కారం అయ్యే వరకూ అధికారులు బాధ్యత తీసుకోవాలని సూచించారు.మంత్రి గొట్టిపాటి రవి కుమార్ రూ.1,26,71,093 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను 111 మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు.అదే విధంగా రూ. 29,80,000 విలువైన ఎల్ ఓసీలను ఆరుగురు అర్హులకు అందించారు. ఇప్పటి వరకు అద్దంకి నియోజకవర్గంలో రూ.3,68,74,641, సిఎంఆర్ఎఫ్ నిధులను బాధితులకు అందించినట్లు స్పష్టం చేశారు.అద్దంకి నియోజకవర్గ పరిధిలో విద్యుత్ శాఖకు చెందిన సుమారు రూ. 2.60 కోట్లతో 11 కమ్యూనిటీ హాళ్లను,ఒక కళాశాల భోజన శాలను నిర్మిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. ఎస్సీ,బీసీ,మైనారిటీ కాలనీలలో ఎక్కువగా ఈ కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం చేస్తున్నామని తెలిపారు.అదే విధంగా గత ప్రభుత్వ హయంలో మధ్యలోనే నిలిచిపోయిన కొన్ని నిర్మాణాలను పూర్తి చేస్తామని మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు.కార్యక్రమంలో చీరాల ఆర్డీవో చంద్రశేఖర్ నాయుడు,ఎంపీడీవో సింగయ్య,తహసీల్దార్ శ్రీచరణ్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

భూసమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

విశాలాంధ్ర - యద్దనపూడి : భూ సమస్యలను రెవెన్యూ సదస్సులు ద్వారా పరిష్కరించుకోవచ్చుని తహసీల్దార్ కే.రవికుమార్ అన్నారు. మండలంలోని గన్నవరం గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూ సమస్యలను పరిష్కరించేందుకు ఈ నెల 6వ తేదీ నుండి ప్రవేశపెట్టిన గ్రామ రెవెన్యూ సదస్సులలో భాగంగా యద్దనపూడి మండల పరిధిలోని గన్నవరంలో జరిగింది. ఈ కార్యక్రమానికి మండల స్పెషల్ ఆఫీసర్ నాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవిన్యూ సదస్సుల ద్వారా రైతుల భూ సమస్యలు పరిష్కరించుకోవచ్చుని,భూమి ఆన్లైన్ కాకపోయినా,అడంగల్ 1బిలలో తప్పులు ఉన్న,ఒకరు భూమి మరొకరి పేరుతో ఎక్కిన,సర్వే కొలతలు తప్పులు తదితర సమస్యలను పరిష్కరించుకునేందుకు రైతులు అర్జీ రూపంలో అందిస్తే 45 రోజుల్లో సమస్య పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గొట్టిపాటి సతీష్,డిప్యూటీ తాసిల్దార్ విష్ణు,వీఆర్వో సత్యనారాయణ రైతులు పాల్గొన్నారు.

వైసీపీ జిల్లా గ్రీవెన్స్ విభాగం అధ్యక్షులుగా వెంకటేశ్వరరావు

విశాలాంధ్ర - వేమూరు : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా గ్రీవెన్స్ విభాగం అధ్యక్షులుగా చావలి గ్రామానికి చెందిన విష్ణు మొలకల వెంకటేశ్వరరావు నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ అధిష్టానం విడుదల చేసిన ప్రకటనలో వెంకటేశ్వరరావుకు బాపట్ల జిల్లా పార్టీ గ్రీవెన్స్ విభాగానికి అధ్యక్షులుగా నియమించారు. విష్ణుమొలకల వెంకటేశ్వరరావు గతంలో వేమూరు జడ్పిటిసిగా బాధ్యతలు నిర్వర్తించారు.పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వరికూటి అశోక్ బాబు సూచనల మేరకు పార్టీ అధిష్టానం వెంకటేశ్వరరావుకు పార్టీ పదవి కేటాయించారు.విష్ణుమొలకల వెంకటేశ్వరరావుకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బాపట్ల జిల్లా విభాగంలో పదవి రావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

విశ్రాంత ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

విశాలాంధ్ర - అద్దంకి : రాష్ట్ర విశ్రాంత ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని విశ్రాంత ఉద్యోగుల బాపట్ల జిల్లా శాఖ అధ్యక్షులు రావుల బాపయ్య చౌదరి రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్‌ను కోరారు.శుక్రవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద నిర్వహించిన రెవెన్యూ సదస్సులో మంత్రి గొట్టిపాటికి విశ్రాంత ఉద్యోగులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రావుల బాపయ్య చౌదరి మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగులకు 12వ పీఆర్సీ ప్రకటించాలని, ఈలోపు 35 శాతం ఐఆర్ ఇవ్వాలని, ఉద్యోగులకు రావలసిన గత పీఆర్సీ బకాయిలను,కరవు భత్యం బకాయిలను చెల్లించేందుకు ఉత్తర్వులు ఇవ్వాలని,కమ్యూటేషన్ అమౌంట్ రికవరీలు 15 నుండి 12 సంవత్సరాలకు తగ్గించాలని,క్యాంటమ్ ఆఫ్ పెన్షన్ను తిరిగి పదవ పిఆర్సి ప్రకారం అమలు చేయాలని తమ డిమాండ్లలో విశ్రాంత ఉద్యోగుల సంఘం కోరినట్లు తెలిపారు.కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా కోశాధికారి పుట్టం రాజు శ్రీరామచంద్రమూర్తి,ప్రధాన కార్యదర్శి కరి కమలేశ్వరరావు,అద్దంకి మండలశాఖ బాధ్యులు షేక్ మస్తాన్,మారం కోటేశ్వరరావు, బత్తుల అంజయ్య, నిమ్మ రాజు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ చేనేత విభాగం జిల్లా అధ్యక్షుడిగా 'వంగర'

విశాలాంధ్ర - చెరుకుపల్లి : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బాపట్ల జిల్లా చేనేత విభాగం అధ్యక్షుడిగా గుళ్ళపల్లికి చెందిన వంగర భానుప్రసాద్ ఎన్నికయ్యారు. ఈ మేరకు పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి నుండి నియామక పత్రం అందినట్లు ఆయన తెలిపారు.భానుప్రసాద్‌ను శుక్రవారం రేపల్లె నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త డాక్టర్ ఈపూరి గణేష్ కలిసి అభినందనలు తెలిపా రు.జిల్లాలో ఉన్న చేనేత కార్మికుల సమస్యల పరిష్కారానికి పార్టీ బలోపేతానికి తన శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు.తన నియామకానికి సహకరించిన మాజీ మంత్రులు వైవి సుబ్బారెడ్డి,మేరుగ నాగార్జున,డాక్టర్ ఈపూరు గణేష్‌లకు ఆయన అభినందనలు తెలిపారు.

అమిత్‌షా రాజీనామా చేయాలి

విశాలాంధ్ర - అద్దంకి : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌ను అవమానకరంగా మాట్లాడిన కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని ఏపీ ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనారిటీస్ ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు.శుక్రవారం స్థానిక బంగ్లా రోడ్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అంబేద్కర్ చిత్రపటాలు చేత పట్టుకొని నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు జ్యోతి రమేష్ మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారా కల్పించిన హక్కుతో మంత్రి పదవి అలంకరించిన అమిత్ షా ఆ పదవిలో ఉండే హక్కు కోల్పోయాడని వెంటనే రాజీనామా చేయాలని భారత ప్రజలకు క్షమాపణ చెప్పాలని కోరారు. ఐక్యవేదిక నాయకులు చెన్నుపల్లి నాగేశ్వరరావు,అంకం నాగరాజు,విశ్రాంత ఆర్జెడి దేవపాలన,జ్యోతి చంద్రమౌళి,తాళ్లూరి బాబురావు, నక్క కాంతారావు,మందా జోసెఫ్ పాల్గొన్నారు.

అమిత్‌షా వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలి

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : గత కొద్ది రోజులు క్రితం పార్లమెంట్‌లో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పేరు గురించి అభ్యంతరకర రీతిలో సంబోధించడం అత్యంత హేయమైన చర్య అని సమాజవాది పార్టీ జిల్లా అధ్యక్షులు మేధా శ్రీనివాసరావు అన్నారు.సమాజ్‌వాది పార్టీ నాయకులు అంబేద్కర్ విగ్రహం వద్ద ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. శుక్రవారం పట్టణంలోని మ్ములపాలెం రోడ్డు వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల వారికి దేవునితో సమానం అన్నారు.అమిత్ షా తాను చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని లేనిపక్షంలో దేశవ్యాప్త ఆందోళనలకు సమాజ్‌వాది పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ సారథ్యంలో చేపట్టవలసి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విలియం బూత్ జూనియర్ కాలేజి ప్రిన్సిపాల్ దాసరి శ్యామ్ లివింగ్‌స్టన్,బీపీఈడి కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ కాగిత వరప్రసాదరావు,కాండ్రు శరత్ కుమార్ మోర్ల చెన్న వెంకటేశ్వరరావు,భోయిన సూరిబాబు, కోమ్మనబోయిన వెంకట ఫణింద్ర కుమార్,బాపట్ల భాస్కరరావు,మద్దిబోయిన తాతయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ వెలుగు డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు స్థానిక అంబేద్కర్ భవనంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.పద్మ సమక్షంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సెమీ క్రిస్మస్ వేడుకలనుకి దైవజనులు ఆనంద్ పాల్ హాజరైయ్యారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా డిపిఎం సుబ్బారావు వ్యవహరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏసుక్రీస్తు యొక్క ప్రేమను దయను మనందరం కూడా కలిగి ఉండాలని ఒకరినొకరు ప్రేమించాలని ఆ పరిశుద్ధమైన దేవుని వైపు చూడాలని ప్రాజెక్టు డైరెక్టర్ తెలిపారు. అనంతరం కేక్ కటింగ్ చెసి వాగ్దానాలు,క్యాలెండర్ మొదలైన వాటిని ఆవిష్కరించి అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఎంయు సిబ్బంది,ఏపిఎంలు,సీసీలు,మండల సమైక్య అధ్యక్షులు,అకౌంటెంట్లు,కాల్ సెంటర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహిళా చట్టాలపై అవగాహన

విశాలాంధ్ర - చెరుకుపల్లి : మహిళా రక్షణకు ఏర్పాటు చేసిన చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని సీనియర్ న్యాయవాది కట్టా కాళిదాస్ అన్నారు.శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని వివిధ విభాగాల మహిళలతో అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మొదటినుండి చట్టంలో మహిళల భద్రతకు పలు మార్గదర్శకాలను పొందుపరచడం జరిగిందన్నారు చాలామందికి వాటి పట్ల అవగాహన లేక పోలి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.ముఖ్యంగా బాల్య వివాహాలు ఫోక్సో చట్టం గృహహింస పనిచేసే చోట లైంగిక వేధింపులు మన దేశంలో మహిళలకు వారి రక్షణకు,అభ్యున్నతికి ప్రత్యేక చట్టాలు ఎప్పటి నుండో ఉన్నాయన్నారు.వాటిలో ముఖ్యంగా వరకట్న నిషేధ చట్టం హిందూ వివాహ చట్టం ఉన్నాయన్నారు.ప్రతి ఒక్కరు వీటి పట్ల అవగాహన పెంపొందించుకొని వారికి కావాల్సిన న్యాయ సహాయం పొందవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై టి. అనిల్ కుమార్,ఈఓపిఆర్డికెజెఏ శ్రీనివాసన్,సూపరిండెంట్ కృష్ణనాయక్,డ్వాక్రా,ఆశ వర్కర్స్ పాల్గొన్నారు.

అధికారులు నిబద్ధతతో పని చేయాలి

కలెక్టర్ జె.వెంకటమురళి

విశాలాంధ్ర - బాపట్ల : రెవెన్యూ సమస్యల పరిష్కారంలో బాపట్ల జిల్లా నెంబర్ వన్ గా నిలవాలంటే అధికారులు నిబద్ధతతో పని చేయాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి హెచ్చరించారు. రెవెన్యూ అంశాలపై ఆర్డీవోలు, అన్ని మండలాల రెవెన్యూ అధికారులతో శుక్రవారం స్థానిక కలెక్టర్ ఛాంబర్ నుంచి ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు.రెవెన్యూ సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లిప్తంగా ఉంటే వేటు తప్పదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఏళ్ల తరబడి భూ సమస్యల నుంచి ప్రజలకు విముక్తి కల్పించడానికే రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కార్యక్రమాన్ని జిల్లాలో దిగ్విజయంగా పూర్తి చేయాలన్నారు. రెవెన్యూ సదస్సులలో నమోదైన ప్రతి అర్జీకి పరిష్కారం చూపాలన్నారు. జనవరి మూడో తేదీన రీజనల్ స్థాయి రెవెన్యూ అధికారుల సమావేశం ఒంగోలులో జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సిద్ధ ప్రసాద్, రెవెన్యూ శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి ఆర్ పి సిసోడియ హాజరవుతారన్నారు. ఈ నేపథ్యంలో రెవెన్యూ అంశాలన్నింటిలో బాపట్ల జిల్లాను ప్రథమ స్థానంలో ఉంచే బాధ్యత రెవెన్యూ అధికారులపై ఉందన్నారు. ప్రధానంగా 22ఏలో భూముల తొలగింపు ప్రక్రియపై పునః పరిశీలన చేయాలన్నారు. నిషేధిత భూముల జాబితా నుంచి తొలగించిన భూముల రిజిస్ట్రేషన్ చట్టబద్ధంగా జరిగిందా, లేదా ఉల్లంఘన జరిగితే సమగ్ర పరిశీలన తదుపరి నివేదిక అందజేయాలన్నారు. చుక్కల భూమి, దేవాదాయ భూముల వివరాలు పక్కాగా సిద్ధం చేయాలన్నారు. వీటిపై నిర్లిప్తంగా వ్యవహరిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ వీక్షణ సమావేశంలో ఆర్డీవోలు పి గ్లోరియా,చంద్రశేఖర్,రామలక్ష్మి,అనుబంధ శాఖల జిల్లా అధికారులు, మండల తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

అమిత్‌షా క్షమాపణ చెప్పాలి

విశాలాంధ్ర - మార్టూరు : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగంపై ప్రమాణం చేసి పార్లమెంటులో అడుగుపెట్టిన కేంద్ర మంత్రి అమిత్‌షా అదే పార్లమెంటు సాక్షిగా ఆయనను అవమానించడం సిగ్గుచేటని,అమిత్‌షా బేషరతుగా క్షమాపణ చెప్పాలని సమతా సైనిక దళ్ నాయకులు శుక్రవారం డిమాండ్ చేశారు.మార్టూరులోని రాంనగర్,నేతాజీ కాలనీల మధ్యగల అంబేద్కర్ విగ్రహం వద్ద శుక్రవారం సాయంత్రం నిర్వహించిన నిరసన నిర్వహించారు.బొల్లాపల్లి బెన్ని బాబు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ హోం మంత్రి అమిత్ షా లు హిందుత్వ ముసుగులో మనువాద స్మృతిని ప్రజలపై రుద్దాలని చూస్తున్నారని జనం చూస్తూ ఊరుకోరన్నారు.అంబేద్కర్ గురించి మాట్లాడే స్థాయిలేని అమిత్ షా ఆయన్ని అవమానపరచడం సరికాదన్నారు.ఈ సందర్భంగా నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం అమిత్ షా దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.కార్యక్రమంలో సమతా దళ్ నాయకులు గొట్టిపాటి పవన్, గొట్టిపాటి రవితేజ,గోపతోటి కిషోర్, దారా సురేష్, గొట్టిపాటి నాని, పెద్దబ్బాయి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సెమీక్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర - చీరాల : సమాజంలో ప్రతి ఒక్కరూ సహోదర ప్రేమ కలిగి జీవించాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి ప్రజలకు పిలుపునిచ్చారు. శుక్రవారం బాపట్ల పట్టణం జమ్ములపాలెం రోడ్డులోని ఎం.ఎస్.ఆర్ కళ్యాణ మండపంలో జై భీమ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సెమీక్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.క్రిస్మస్ ట్రీ వెలిగించి కేక్ కట్ చేసి జర్నలిస్ట్‌లకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచంలో అనేక మతాలు ఉన్నప్పటికీ మానవాళి ఏదో ఒక ధర్మాన్ని ఆచరిస్తున్నారన్నారు.ప్రతి మతం వారు ఇతర మతాల వారిని గౌరవిస్తూ శాంతి,సహనం,అహింస మార్గములో పయనించాలన్నారు.నిన్నువలే నీ పొరుగు వారిని ప్రేమించమని చెప్పిన ఏసు క్రీస్తు బోధనలు అనుసరించాలన్నారు.హింస లేండా జీవించాలన్నారు. ప్రేమ,దయ, జాలి కలిగి పొరుగువానికి సహాయం చేయాలన్నారు.అనంతరం క్రిస్మస్ క్యాండిల్స్ ప్రదర్శన నిర్వహించి పేద వృద్ధ మహిళలకు దుప్పట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా విద్యార్థినిలు క్రిస్మస్ యాక్షన్ సాంగ్స్ ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి విలియమ్స్,బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి పి.గ్లోరియా,నిర్వాహకులు నాగార్జున,కొండ్రు శ్రీకాంత్,జ్యోతి ప్రసాద్,జంగం దాస్,కత్తి రాజు,ప్రశాంత రాజు,సురేష్,ఆనంద్, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ అదాలత్

విశాలాంధ్ర -చీమకుర్తి: విజయవాడ వారి ఆధ్వర్యంలో చీమకుర్తిలో విద్యుత్ అదాలత్ 21వ తేదీ శనివారం నాడు విద్యుత్ పై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.శ్రీనివాసులు తెలియజేశారు. కన్స్యూమర్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ ఫోరం(సి జి ఆర్ ఎఫ్) ఏపీ సి.పి.డి.సి.ఎల్. విజయవాడ వారి ఆధ్వర్యంలో నిర్వహించే అవగాహన సదస్సు చిమకుర్తి పట్టణ స్థానిక మున్సిపల్ ఆఫీసు నందులి కౌన్సిల్ హాల్లో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు జరుగుతుందని, ఈ కార్యక్రమంలో సి.జె.ఆర్.ఎఫ్.చైర్మన్ జస్టిస్ ఎన్.విక్టరీ ఇమ్మానియేల్ ఫారం సభ్యులు ఒంగోలు ఆపరేషన్ సూపరిండెంట్ ఇంజనీర్ కె. వెంకటేశ్వర్లు విద్యుత్ అధికారులు పాల్గొంటారని, దర్శి డివిజన్లోని చీమకుర్తి, పొదిలి,దర్శి, దొనకొండ, కొనకనమిట్ల, మర్రిపూడి,తాళ్లూరు ముండ్లమూరు, కురిచేడు,తదితర మండలాల పరిధిలోని విద్యుత్ వినియోగదారులు తమ ఫిర్యాదులను రాతపూర్వకంగా సర్వీస్ కనెక్షన్ నెంబర్, పూర్తి అడ్రస్, సెల్ నెంబర్,సమర్పించి తమ సమస్యలను పరిష్కరించుకోవచ్చుని తెలియజేశారు.

'గొలపల' అక్రమ సంపాదనపై బహిరంగ చర్చకు సిద్ధం

జైభీమ్‌రావ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పర్రె కోటయ్య

విశాలాంధ్ర - బాపట్ల : బాపట్ల టీడీపీ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు పిచ్చి మాటలు మానుకోవాలని జైభీమ్‌రావ్ భారత్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పర్రె కోటయ్య తెలిపారు. శుక్రవారం పార్టీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ గొలపల శ్రీనివాసరావు అక్రమ వ్యాపారాలకు సంపాదనపై బహిరంగ చర్చకు తాను సిద్ధంగా ఉన్నానన్నారు. అక్రమంగా అతిథి భవనాన్ని నిర్మించిన సంగతి బాపట్ల మున్సిపాలిటీ వారు లిఖితపూర్వకంగా ఇచ్చినది కూడా తప్పే అన్నారు. బాపట్ల పట్టణంలో అక్రమాలపై మాట్లాడకుండా చేయాలని గొలపల చూస్తున్నారని ఆరోపించారు. ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి దోవ రమేష్ రాంజీ మాట్లాడుతూ గొలపల శ్రీనివాసరావు మా పార్టీ జిల్లా అధ్యక్షుడు పర్రె కోటయ్యపై అనుచిత వ్యాఖ్యలు చేయటం సరికాదన్నారు.

నీ అక్రమ ఆస్తులు, వ్యాపారాలపై మా పార్టీ లీగల్ టీమ్ న్యాయపోరాటం చేయనుందన్నారు.కోటయ్యను రౌడీగా దందాలు చేస్తున్నాడని అనటంపై గొలపలపై పరువునష్టం దావా వేయనున్నట్లు తెలిపారు. బేషరుతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జీ కొచ్చెర వినయ్‌రాజు తదితరులున్నారు.

క్రీస్తు బోధనలు సర్వమానవాళికి ఆచరణీయం

విశాలాంధ్ర - కర్లపాలెం : క్రీస్తు బోధనలు సర్వ మానవాళికి ఆచరణీయమని కర్లపాలెం శాఖ ఇండియన్ బ్యాంక్ మేనేజర్ కే.రత్న జ్యోతి అన్నారు. మండల కేంద్రంలోని భార్గవిహై స్కూల్‌లో జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకలలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మోపర్తి జాన్ ప్రత్యేక ప్రార్థన నిర్వహించి క్రిస్మస్ కేక్ ను కట్ చేశారు. సెమీ క్రిస్మస్ సందర్భంగా విద్యార్థులు పలు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సెక్రెటరీ కరస్పాండెంట్ పేరాల వెంకట సురేష్,ప్రధానో పాధ్యాయులు లక్ష్మి,ప్రముఖ వ్యాపారవేత్త కామరాజు గడ్డ రమేష్,మందపాటి పరమానంద కుమార్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు దివ్య,ప్రేమావతి, రిజ్వానా,కుమారి, లత,సాహితీ,నవీన్,నాగమ్మ, సుందరమ్మ,బేబీ తదితరులు పాల్గొన్నారు.

ఖాతాదారుల ఆర్థిక అభివృద్ధికి యూనియన్ బ్యాంక్ సహకారం

విశాలాంధ్ర - కర్లపాలెం : ప్రజల ఆర్థిక అభివృద్ధికి తోడ్పడేందుకు యూనియన్ బ్యాంక్ సహకారం అందిస్తుంది అని యూనియన్ బ్యాంక్ కర్లపాలెం బ్రాంచ్ మేనేజర్ కె.మానస తెలిపారు. కర్లపాలెం యూనియన్ బ్యాంక్ ఆవరణలో శుక్రవారం కార్ లోన్ మేళా నిర్వహించారు.ఈ మేళాలో 0శాతం ప్రాసెసింగ్ చార్జీలు,8.3 శాతం నుండి అతి తక్కువ వడ్డీ రేట్‌తో ఒక్కరోజు ఆమోదంతో కార్ రుణాలు మంజూరు చేశామన్నారు. క్రిస్మస్,నూతన సంవత్సర,సంక్రాంతి పండుగల సందర్భంగా యూనియన్ బ్యాంక్ ఖాతాదారులకు,ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. రుణాలు పొందిన వారు సకాలంలో క్రమం తప్పకుండా వాయిదాలు చెల్లించి యూనియన్ బ్యాంక్ అభివృద్ధికి మీ వంతు సహకారం అందించాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ బ్రాంచ్ హెడ్ భాను ఫణీంద్ర,సిబ్బంది మనోజ్,అనీషా, సుష్మా,జగదీష్, గోపి,జనకమహారాజ్ పాల్గొన్నారు.

నేటి బాలలే రేపటి దేశ సంపద

బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు బత్తుల పద్మావతి

విశాలాంధ్ర - బాపట్ల : నేటి బాలలే రేపటి దేశ సంపద అని జిల్లాలోని ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు బత్తుల పద్మావతి అన్నారు.శుక్రవారం బాపట్ల పబ్లిక్ స్కూల్ ప్రాంగణంలో సంక్షేమ శాఖల అధికారులు,సోషల్ వెల్ఫేర్,ట్రైబల్ వెల్ఫేర్,బీసీ వెల్ఫేర్ అధికారులు,గృహ సంక్షేమ అధికారులు, హాస్టల్ వార్డెన్స్,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, అడిషనల్ సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ , లేబర్ ఆఫీసర్,జిల్లా స్త్రీ శిశు సంక్షేమ అధికారి,వార్డెన్‌లతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు.కమిషన్ సభ్యురాలు మాట్లాడుతూ రాష్ట్రంలో బాలల హక్కుల పరిరక్షణకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలు అమలు చేస్తున్నట్లు చెప్పారు.రాష్ట్రంలోని సంక్షేమ వసతి గృహాల్లో పిల్లలు అనేక హింసలకు, మానసిక వేధింపులకు గురికాకుండా ప్రత్యేకమైన నిఘావ్యవస్థను వ్యవస్థను,పనిచేసేందుకు అనేకమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సంక్షేమ వసతి గృహాల్లో వార్డెన్స్ పిల్లలను ప్రత్యేక శ్రద్ధతో చూడాలని శాలలో పాఠ్యాంశాలతో పాటు బాలల చట్టాలపై కూడా అవగాహన కల్పించాలన్నారు. వసతి గృహాల్లో తప్పనిసరిగా ఫిర్యాదు బాక్సులు ఏర్పాటు చేయాలని విద్యార్థిని పట్ల కూడా బాధ్య తాయుతంగా క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలన్నారు.సంక్షేమ వసతి గృహాల్లో పిల్లలకు అవసరమైన మౌలిక సదుపాయాలను మంచినీటి సౌకర్యాలను కల్పించాలని,ప్రతినెల మెడికల్ ఆఫీసర్ తప్పనిసరిగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని సూచించారు. సంక్షేమ వసతి గృహాల్లో మాదకద్రవ్యాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ప్రహరీ క్లబ్స్ కమిటీలను ఏర్పాటు చేయాలని హాస్టల్స్ లో ఫుడ్ కమిటీ ప్రొటెక్షన్ కమిటీ హెల్త్ కమిటీలను ఏర్పాటు చేయాలని నిరంతరం ఆ కమిటీలను మానిటరింగ్ చేయాలని అనాధలు పాక్షిక అనాధలు లిస్టులను జాబితాలను తయారు చేయాలని పూర్తిగా అనాధల లిస్టులను కూడా తయారు చేయాలని ప్రీ మెట్రిక్ పోస్ట్ మెట్రిక్ హాస్టల్లో వసతిలో ఉన్న భవనాలను మూసివేసి సౌకర్యాలతో కూడిన అద్దె భవనాలలో హాస్టల్లో నిర్వహించాలని పడిపోయే వాటిలో ఉంటే బాలల ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లుతుందని తెలిపారు. ఇటీవల కాలంలో శ్రీకాకుళం నెల్లూరు మొదలగు జిల్లాల్లో వర్షాలు పడి గోడలు కూలి పిల్లల చనిపోయారని అటువంటి సంఘటనలు మరలా పునరావృతం కాకుండా చూసుకోవాలని తెలిపారు. ప్రతి బిడ్డ అభివృద్ధికి దోహద పడాలని అంకిత భావంతో దృఢ సంకల్పంతో పనిచేయాలని అధికారులకు పలు సూచనలు చేశారు.డిడి సోషల్ వెల్ఫేర్ రాజా దిబోరా, విజయమ్మ, జిల్లా అదనపు ఎస్పీ విటలేశ్వర్ రావు, మహిళా శిశు సంక్షేమ శాఖ పిడి ఉమా, ఈసీ వెల్ఫేర్ శివలీల, పాల్గొన్నారు.

ఇసుక క్వారీలపై ఆరోపణలు తగదు

టీడీపీ పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు

విశాలాంధ్ర - బాపట్ల : నేను ఇసుక క్వారీలు లేవు..క్వారీలు చేసే వాళు వేరుగా ఉన్నారు... నాపై ఆరోపణలు చేయటం పద్ధతి కాదని టీడీపీ పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు తెలిపారు. బాపట్ల టీడీపీ కార్యాలయంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ జైభీమ్‌రావ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పర్రె కోటయ్య నా భవనానికి అనుమతులు లేవని అనటం కరెక్ట్ కాదని కోర్టు పరిధిలో ఉన్నాయని తెలిపారు. ఇసుక క్వారీలు వేరే వాళ్లు నడుపుతున్నారని నేను నడిపితే నీకే అప్పగించేవాడినన్నారు. నాపై ఆరోపణలు చేయటం మానుకోవాలన్నారు. దళితులం అంతా కలిసి ఉంటున్నామని మాకు గొడవలు పెట్టొద్దన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పల్లం సరోజిని, దారా ఆశోక్, మందపాటి ఆంద్రేయ, అడే వంశీ తదితరులున్నారు.

సిబిజెడ్ చర్చిలో ఉమెన్స్ క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర - బాపట్ల : స్త్రీల సమాజ క్రిస్మస్ వేడుకలు సిబిజెడ్ చర్చిలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. బీద స్త్రీలకు చీరలను పంపిణీ చేశారు. సీనియర్ స్త్రీలను సన్మానించారు.స్త్రీల సమాజం వారు కోలాటం ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో సంఘ కాపరులు రెవరెండ్ ఎం.పవిత్ర కుమార్,రెవరెండ్ డి ఎం.రాహుల్ దేవ్,సంఘ సెక్రెటరీ జె.క్రిస్టఫర్,స్త్రీల సమాజ సెక్రెటరీ సిహెచ్.సుకన్య, ఎలీషా రావు,సాధు హెర్బట్,ప్రేమ్చంద్ (గ్రీటింగ్స్) తెలియజేశారు.

డీఎస్పీని కలిసిన హెచ్ఎంపాడు ఎస్సై

విశాలాంధ్ర- హనుమంతునిపాడు: సాధారణ బదిలీలో భాగంగా ప్రకాశంజిల్లా కనిగిరికి బదిలీపై వచ్చిన నూతన డిఎస్పీ యం మహేశ్వరరావును శుక్రవారం హనుమంతునిపాడు ఎస్సై కే మాధవరావు మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది.ఈ సందర్భంగా కనిగిరి డిఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన మహేశ్వరరావును ఎస్సై బొకేను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ మండల పరిధిలోని శాంతిభద్రతల పరిరక్షణ నేర నియంత్రణ చట్ట వ్యతిరేక అసాంఘిక కార్యకలాపాల కట్టడి సైబర్ నేరాలపై అవగాహన ఇతర అంశాలపై నిర్వహించాల్సిన అంశాల పట్ల పలు సూచనలు ఎస్సైకి తెలియజేశారు.

బెల్లపు ఊట ధ్వంసం

విశాలాంధ్ర - పుల్లలచెరువు: సారా తయారు చేసినా..అమ్మ కాలు నిర్వహించినా కఠిన చర్యలు తప్పవని ఎక్సైజ్ సీఐ శ్రీనివాసరావు హెచ్చరించారు. జిల్లా అధి కారుల ఆదేశాలపై మండలం లోని పెద్ద పీఆర్సీ తండా200 లీటర్లు మరియు నరజాముల తాండా 800 లీటర్లు రెండు తండా పరిధిలో శుక్రవారం దాడులు నిర్వహించినట్లు తెలిపారు. బెల్లం ఊటను ధ్వంసం చేసినట్లు పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో నాటుసారా తయారు చేసినట్లు తెలిస్తే తమ దృష్టికి తీసుకు రావాలన్నారు.

అమిత్‌షా వ్యాఖ్యలపై నిరసన

విశాలాంధ్ర -చీమకుర్తి: హోం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై చీమకుర్తిలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. రాజ్యాంగం 75 వ వార్షికోత్సవ సందర్భంగా రాజ్యసభలో జరిగిన చర్చలో అంబేద్కర్ గురించి కేంద్ర హోం మంత్రి చేసిన అవమానకర వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా ప్రజల మనోభావాలను దెబ్బ తీసేవిగా ఉన్నాయని సి.ఐ.టి.యు.జిల్లా నాయకులు పూసపాటి వెంకటరావు అన్నారు. కె.వి.పి.ఎస్.మండల కార్యదర్శి తొట్టింపూడి రామారావు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రూపశిల్పిగా ఉన్నారు భారత రాజ్యాంగం గురించి అమిత్ షా చేసిన వ్యాఖ్యలు ఆయన మనువాద దృక్పథాన్ని బయటపెడుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజాసంఘాల నాయకులు కోటేశ్వరరావు, దేవరాజు, ఏడుకొండలు, పిచ్చయ్య,బ్రహ్మయ్య, గోవిందు,నాగయ్య, రేగయ్య,రమణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జగన్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర -మార్కాపురం: రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం సాయంత్రం నియోజకవర్గ పార్టీ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు కార్యాలయంలో జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా అన్నా రాంబాబు కేకు కట్ చేసి స్వీట్స్ అందరికి పంపించేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి కోసం జగన్ గత ఐదు సంవత్సరాల కాలంలోఅవిరళ కృషి చేశారని అన్నారు.వైసిపి పార్టీ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ అకుంఠిత దీక్షతో కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ మీర్జా షంషీర్ అలీ బేగ్, పట్టణ పార్టీ అధ్యక్షులు, మున్సిపల్ వైస్ చైర్మన్ ఎస్.కె ఇస్మాయిల్, బీసీ మహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శి పి ఎల్ పి యాదవ్, నియోజకవర్గ జె సి ఎస్ కన్వీనర్ పత్తి రవిచంద్ర, మున్సిపల్ కౌన్సిలర్స్ బుస్సెట్టి నాగేశ్వరరావు, చాటకొండ చంద్ర, ఎస్ కె షేక్షా వలి, పార్టీ నాయకులు గుంటక చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మద్యం సీసాలు పట్టివేత

విశాలాంధ్ర- వెలిగండ్ల: శుక్రవారం అక్రమంగా 53 మద్యం సీసాలను తరలిస్తున్న వ్యక్తిని ఎస్ఐ మధుసూదన్ రావు అదుపు లోనికి తీసుకొని మద్యం బాటిలను స్వాధీన పరుచుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించిన, గ్రామాలలో బెల్ట్ షాపులు ద్వారా మద్యాన్ని విక్రయించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

వివాదం కేసులో వ్యక్తికి జైలు,శిక్ష

విశాలాంధ్ర నాగులుప్పలపాడు: కొట్లాట కేసులో దోషులకు ఒంగోలు ఎక్సైజ్ న్యాయస్థానం శుక్రవారం జైలు శిక్ష విధించింది. ఈ ఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. 2018 సెప్టెంబరు 21న మండలంలోని మాచవరానికి చెందిన మర్రావులు సుబ్బారావు తన ఇంటి నిర్మాణం కోసం గుంటలు తీస్తున్నాడు. ఈ క్రమంలో పక్కనే ఉన్న మర్రావుల శ్రీనివాసరావు, ఆయన భార్య పార్వతి, కుమార్తె నాగలక్ష్మిలు సుబ్బారావు, ఆయన భార్యను కర్రతో దాడి చేశారు. ఘటనపై అప్పటి ఏఎస్సై దానం కేసు నమోదు చేశారు. ఈ కేసులో ఒంగోలు స్పెషల్ జేఎఫ్సీఎం ఎక్సైజ్ కోర్టు జడ్జి కోమలివలి తీర్పునిచ్చారు. ఏ1గా ఉన్న మర్రావుల శ్రీనివాసరావుకు రూ. 2వేల జరిమానా, రెండేళ్ల జైలు శిక్ష, మిగిలిన ఇద్దరికి రూ.2వేల చొప్పున జరిమానా విధించారు. అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి. సుజాత బాధితుల తరఫున కేసును వాదించారు. నాగులుప్పలపాడు ఎస్సై శ్రీకాంత్, సిబ్బంది కేసు ట్రయిల్స్ కు నిందితులు హాజరయ్యేలా చూశారు.

భూ సమస్యలు పరిష్కారం

విశాలాంధ్ర - సింగరాయకొండ : మండల పరిధిలోని పాత సింగరాయకొండ గ్రామంలోని గొల్లపాలెం వద్ద మండల ఎమ్మార్వో రవి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు జిల్లా జాయింట్ కలెక్టర్ గోపాల్ కృష్ణ ముఖ్య అతిథిగా హాజరై సమస్యలను స్వయంగా పరిష్కరించే ప్రయత్నం చేయటం జరిగింది. ఈ సభలో గ్రామస్తుల నుంచి డొంకలు, చెరువుల అక్రమాలను గుర్తె రైతులు ఇబ్బందులు సంబంధించి పలువురు ఫిర్యాదులు అందజేశారు. అదేవిధంగా భూ రీ సర్వే సమస్యలు, ఆన్లైన్ సమస్యలపై గ్రామస్తులు వేగంగా పరిష్కరించాలని కోరారు. ఈ సమస్యలను గమనించి జాయింట్ కలెక్టర్, అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి ఫిర్యాదును జాగ్రత్తగా స్వీకరించి, వాటిపై తగిన విచారణ చేయడానికి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశానికి రెవెన్యూ ఇన్స్పెక్టర్, సర్వేయర్, ఎండోమెంట్ కార్యాలయ ఈఓ, కృష్ణవేణి, వీఆర్వోలు నాయకులు గాలి హరిబాబు, మించాల బ్రహ్మయ్య, బ్రహ్మేశ్వరరావు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

సోలార్ రూఫ్ టాప్ నిర్మించుకొని
విద్యుత్ బిల్లులను తగ్గించుకోవాలి

- జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్

విశాలాంధ్ర - బాపట్ల : ప్రభుత్వ రాయితీతో ఇంటిపై సోలార్ రూఫ్ టాప్ నిర్మించుకొని విద్యుత్ బిల్లులను తగ్గించుకోవాలని జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్ ప్రజలకు పిలుపునిచ్చారు.శుక్రవారం జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలు ముగింపు సందర్భంగా కలెక్టరేట్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు విద్యుత్ శాఖ ఉద్యోగులతో నిర్వహించిన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఈనెల 14నుండి 20వ తేదీ వరకు జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలను నిర్వహిస్తుందన్నారు. ఇంధనం అందరికీ అవసరమని ప్రజలు అందరు కూడా జాగ్రత్తగా వినియోగించుకోవాలన్నారు.ప్రభుత్వం 300 యూనిట్లు లోపు గృహాలకు రాయితీపై సోలార్ విద్యుత్తును అందించడానికి చర్యలు తీసుకుందన్నారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ అందరితో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ విద్యుత్ శాఖ ఇంజనీర్ ఆంజనేయులు,అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పెరుగు శ్రీనివాసరావు,విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పేద మహిళలకు చీరలు వితరణ

విశాలాంధ్ర - అద్దంకి : రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో విశ్రాంత ఎమ్మార్వో తాతా బాలసుబ్రమణ్యం ఆర్థిక సౌజన్యంతో శుక్రవారం పట్టణంలోని పసుమర్తి పాలెం క్లౌ మెమోరియల్ సెంటెనరీ తెలుగు బాప్టిస్ట్ చర్చిలో 50 మంది పేద మహిళలకు చీరలు వితరణ చేశారు.కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య,కార్యదర్శి చుండూరి మురళి సుధాకర్ రావు,మల్లాది శ్రీనివాసరావు, విశ్రాంత ఆర్జెడి దేవపాలన తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ దివ్యాంగుల విభాగం జిల్లా అధ్యక్షులుగా చల్లారామయ్య

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దివ్యాంగుల విభాగం జిల్లా అధ్యక్షులుగా రెండవ సారి తనను నియామకం చేసినందుకు మాజీ సిఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతికి చల్లా రామయ్య ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.2029 ఎన్నికలలో మళ్ళీ సిఎం చేసుకోవటం కోసం ఆయనతోనే నా జీవన ప్రయాణం సాగిస్తానని తెలిపారు.జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మేరుగ నాగార్జునకి చీరాల నియోజకవర్గం వైసీపీ ఇన్ చార్జ్ కరణం వెంకటేష్ బాబుకి వేమూరు నియోజకవర్గం ఇన్‌చార్జ్ వరికూటి అశోక్ బాబుకి, అద్దంకి ఇన్‌చార్జ్ పానెం చిన్న హనిమిరెడ్డికి,రేపల్లె ఇన్‌చార్జ్ ఈపూరు గణేష్‌కి పర్చూరు ఇన్‌చార్జ్ యడం బాలాజీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

నేడు పేదలకు దుస్తులు,బియ్యం పంపిణీ

విశాలాంధ్ర - చీరాల : క్రిస్మస్ సందర్భంగా పేదలకు తమవంతు సహాయ సహకారాలు అందించాలని ప్రతి ఏడాది సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహిస్తున్నామని కింగ్ సాల్మన్ ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు.చీరాల మండల పరిధిలోని తోటవారిపాలెం గ్రామ పంచాయతీలో ప్రతి ఏడాది సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించి పేదలకు వస్త్రాలు, బియ్యం పంపిణీ సినీ స్టంట్ మాస్టర్ కింగ్ సాల్మన్ చేస్తున్నారు. చీరాల పరిసర ప్రాంతాల పేదలు ఫౌండేషన్ ద్వారా సహాయం పొందాలనుకుంటే 8073604563ను నెంబర్‌కు సంప్రదించాలని కోరారు.

అర్జీలను పరిష్కరించాలి

కలెక్టర్ జె.వెంకట మురళి

విశాలాంధ్ర - బాపట్ల : విభిన్న ప్రతిభావంతుల సమస్యలపై వచ్చిన అర్జీలను సానుకూలంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులను ఆదేశించారు.ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడిన విభిన్న ప్రతిభావంతుల సమస్యల పరిష్కార కార్యక్రమం శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లోని ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జరిగింది.ఈ సందర్భంగా ప్రజల నుంచి వచ్చిన అర్జీలను కలెక్టర్ స్వీకరించారు.విభిన్న ప్రతిభావంతుల సమస్యల పరిష్కారం కోసం వ్యయ,ప్రయాసలతో,ఆర్థిక ఇబ్బందులతో ఎంతో దూరం నుంచి వచ్చారన్నారు.వారి సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా మానవతా దృక్పథంతో పరిష్కరించాలన్నారు.అర్హత ఉన్న వారికి ప్రభుత్వ పథకాలను అందించే విధంగా కృషి చేయాలన్నారు.వచ్చిన ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. ఫిర్యాదులు పునరావృతమైతే అధికారులను ఉపేక్షించేదిలేదన్నారు. అధికారులు విధులను సక్రమంగా నిర్వర్తించి వారి సమస్యలను పరిష్కరించాలన్నారు.విభిన్న ప్రతిభావంతులకు వారి వైకల్యాన్ని గుర్తించి సదరం ధ్రువీకరణ పత్రాలను,రేషన్ కార్డు,పెన్షన్ల మంజూరుకు ఆయా శాఖల అధికారులతో సమన్వయం చేసుకొని మంజూరుకు చర్యలు తీసుకోవాలని విభిన్న ప్రతిభా వంతుల సహాయ సంచాలకులు అర్చనకు ఆయన సూచించారు. విభిన్న ప్రతిభావంతులకు నెలవారి మందులను పంచాయతీలలో మాసంలో రెండు సార్లు 104 వాహనాల ద్వారా ఉచితంగా అందజేస్తారని ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకొని ఆర్థిక వెసులుబాటు పొందాల న్నారు. ప్రభుత్వ కార్యాలయాలలో ఖాళీగా ఉన్న ఔట్సోర్సింగ్ ఉద్యోగాల వివరాల నివేదికను తయారుచేసి అందించాలని ఆయన జిల్లా అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికకు సంబంధించి 11 దరఖాస్తులు వచ్చాయన్నారు.జిల్లాలో వరి సాగుకు సంబంధించి ఎన్ని ఎకరాల్లో పంట పండించారు,ధాన్యం దిగుమతి, అమ్మకాలు,నిల్వలపై ఆరా తీశారు. వర్షాభావం కారణంగా నిల్వ ఉన్న ధాన్యానికి ఎటువంటి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు రామకృష్ణకు కలెక్టర్ సూచించారు.జనవరి నెల మొదటి వారంలో లక్ష గృహప్రవేశాల కార్యక్రమం సందర్భంగా గృహాల యొక్క ప్రగతిపై మండల ప్రత్యేక అధికారులను, మండల స్థాయి అధికారులతో వీక్షణ సమావేశం ద్వారా ఆరా తీశారు.గడువులోపు పూర్తి లక్ష్యాలను సాధించని వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని కలెక్టర్ హెచ్చరించారు. ఈకార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, రెవెన్యూ డివిజన్ అధికారి పి. గ్లోరియా, అధికారులు పాల్గొన్నారు.

యువతకు ఉద్యోగ కల్పన టీడీపీతోనే సాధ్యం

- హెచ్‌ఆర్ కో కంపెనీతో ఒప్పందం
- రూ.12 నుంచి రూ.60 వేలు జీతం
- కంపెనీ ప్రతినిధుల భేటీలో ఎమ్మెల్యే ఏలూరి

విశాలాంధ్ర - మార్టూరు : చదువుకున్న యువత ప్రతి ఒక్కరికి ఉద్యోగ కల్పనే లక్ష్యంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు.శుక్రవారం యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఎమ్మెల్యే ఏలూరి ఏర్పాటు చేసిన గ్రీన్ స్పార్క్ ఫౌండేషన్ ప్రముఖ కంపెనీ హెచ్‌ఆర్ అండ్ కో కంపెనీతో కీలక ఒప్పందం చేసుకుంది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా పర్చూరు నియోజకవర్గంలో పదివేల మందికి ఉపాధి కల్పించడమే తన లక్ష్యమన్నారు.ఇందుకోసం క్యాంపు కార్యాలయంలో ప్రత్యేకంగా ఎంప్లాయిమెంట్ సెల్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు.ఈ ఎంప్లాయిమెంట్ సెల్ ద్వారా నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతీ యువకులకు వారి అర్హతలను బట్టి వివిధ కార్పొరేట్ కంపెనీలలో ఉద్యోగాలు కల్పించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ప్రతి మండలానికి గ్రామాలకి ఈ ఎంప్లాయిమెంట్ సెల్ యొక్క ఎగ్జిక్యూటివ్ వచ్చి ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేస్తారని తెలిపారు.ఆన్లైన్‌లో రిజిస్టర్ అయిన ప్రతి ఒక్కరికి వారి అర్హతలు, ప్రాధాన్యతలకు అనుగుణంగా ఉద్యోగ అవకాశాలను అందించనున్నట్లు తెలిపారు. ఒక్కొక్క మండలం చొప్పున ప్రతి వారం నియోజకవర్గంలోని ఆరు మండలాలలో రిక్రూట్మెంట్ డ్రైవ్స్ నిర్వహించటం జరుగుతుందన్నారు.మూడు నెలల్లో అర్హులైన ప్రతి ఒక్కరికి జాబ్ ఇవ్వనున్నట్లు తెలిపారు.విద్యార్హతను బట్టి రూ.12 వేల నుంచి రూ.60 వేలు వరకు వేతనం ఇవ్వనున్నట్లు తెలిపారు యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ భేటిలో హెచ్‌ఆర్ కో కంపెనీ ప్రతినిధులు హర్షరెడ్డి,కార్తీక్ ప్రత్తిపాటిలు పాల్గొన్నారు.

శాంతి భద్రతలకు విఘాతం కల్గిస్తే సహించేది లేదు:ఎస్పీ

విశాలాంధ్ర - చీరాల : శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిని ఉపేక్షించమని జిల్లా ఎస్పీ తుషార్ డూడి అన్నారు.శుక్రవారం జిల్లా ఎస్పీ తుషార్ డూడి చీరాల ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గ్రామ,వార్డు సచివాలయ మహిళా పోలీసుల సహకారంతో ఒంటరిగా నివాసముండే మహిళలు,వృద్ధుల యొక్క వివరాలను సేకరించుకొని ఆ ప్రాంతాలలో ఎక్కువ పెట్రోలింగ్ నిర్వహించుకుంటూ తరచు వారి గృహాలను సందర్శిస్తూ ఉండాలన్నారు.ఒంటరిగా నివాసం ఉంటున్న వ్యక్తులు గృహాలకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని,తద్వారా ఎవరు వస్తున్నారు అనే విషయాన్ని ముందుగానే తెలుసుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు.ఎవరి ప్రవర్తనపైనైనా అనుమానం కలిగిన వెంటనే సంబంధిత పోలీస్ అధికారులకు కాల్ చేసి తెలపాలన్నారు.

ఈ కార్యక్రమంలో చీరాల డిఎస్పీ ఎండి మొయిన్,చీరాల ఒకటవ పట్టణ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు,రూరల్ సీఐ శేషగిరిరావు,టూ టౌన్ సీఐ భూషణం ఇతర పోలీస్ అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఏఎస్సైలు బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : చందోలు పోలీస్ స్టేషన్లో నూతన ఏఎస్సైలుగా బి.రామయ్య, డేవిడ్‌లు శుక్రవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. గతంలో చందోలు పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్‌గా డేవిడ్,చుండూరు పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్‌గా బి.రామయ్య పని చేస్తూ ఏఎస్సైలుగా పదోన్నతి పొందారు.ఈ సందర్భంగా వీరిని చందోలు ఎస్సై ఆర్.స్వామి శ్రీనివాస్,పోలీస్ సిబ్బంది ప్రత్యేక అభినందనలు తెలిపారు.

సెమీక్రిస్మస్ వేడుకలు



విశాలాంధ్ర - చీరాల రూరల్ : చీరాల ఎస్సీ బాలికల హాస్టల్‌లో సెమీక్రిస్మస్ వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా గీతా సర్వీస్ ట్రస్ట్ ఛైర్మన్ వలివేటి మురళీకృష్ణ, చీరాల సబ్ రిజిస్ట్రార్ ఉన్నం శ్రీనివాసరావు, బీజేపీ నాయకులు బండారుపల్లి హేమంత్ కుమార్ లు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కేక్‌కట్ చేసి పిల్లలకు పంచిపెట్టారు.ఈ సందర్భంగా హేమంత్ కుమార్ మాట్లాడుతూ క్రీస్తు మార్గం అనుసరణీయం అన్నారు. విద్యార్థులు ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సురేష్ బాబు,తులసి చంద్రశేఖర్,ఎస్‌వై బాబు,అరవపల్లి కుమార్,వార్డెన్ సుజాత,విజయ కుమారి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.